ప్రజాశక్తి

గురువారం 4 డిసెంబర్ 2025

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

వార్త మెయిన్‌లో..

ధర్నా నిర్వహిస్తున్న స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, కార్మికులు

జీతాల్లో కోతలు దుర్మార్గం

స్టీల్‌ప్లాంట్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట కార్మికుల ధర్నా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి

- పరిష్కారంలో చొరవ
- సఫాయి కర్మచారీలకు ఉపాధి శిక్షణ
- జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసుల పరిష్కారంలో అధికారులు, పోలీసులు ప్రత్యేక చొరవ చూపాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సాయం తీసుకొని త్వరగా ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ సూచించారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ మీటింగ్ హాలులో బుధవారం సాయంత్రం జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, సిపి శంఖబ్రత బాగ్చీలతో కలిసి ఆయన పాల్గొన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై అధికారులను ఆరా తీశారు. విచారణ పూర్తయిన కేసుల్లో పిపిల సాయం తీసుకొని ముందుకు సాగాలని, విచారణ దశలో ఉన్నవాటిలో వేగం పెంచాలని సూచించారు. విచారణ దశలో మిగతా 2లో..

భారత్ - దక్షిణాఫ్రికా వన్డే ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : నగరంలోని ఎసిఎ - విడిసిఎ స్టేడియంలో ఈ నెల 6న భారత్ - దక్షిణాఫ్రికా మధ్య జరగనున్న మూడో వన్డే మ్యాచ్‌కు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం ఎసిఎ సిఒఒ గిరిష్ డాంగ్రే నేతృత్వంలో ఉన్నతాధికారులు పరిశీలించారు. గ్రౌండ్, పిచ్, భద్రత, ప్రేక్షకులకు అవసరమైన అన్ని సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గిరిష్ డాంగ్రే మాట్లాడుతూ విశాఖ మైదానం అంతర్జాతీయ ప్రమాణాలను కలిగి ఉందన్నారు. ఆటగాళ్లకు, ప్రేక్షకులకు మంచి అనుభవాన్ని అందిస్తుందన్నారు. చీఫ్ క్యూరేటర్ నాగ మల్లయ్య మాట్లాడుతూ బ్యాటింగ్ - బౌలింగ్ రెండింటికీ సహాయపడేలా సమతుల్యమైన వన్డే పిచ్‌ను సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్టేడియం ఇన్‌చార్జ్ జెకెఎం రాజు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

వార్త 8లో..

ఎసిబి వలలో గాజువాక ఎఎస్ఒ

వార్త 3లో..

రైతులకు అండగా ఉంటాం

వార్త 8లో..

జివిఎంసిలో మండలాలు విలీనం ?

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : ఉమ్మడి విశాఖపట్నం జిల్లా విభజన అనంతరం మిగిలిపోయిన నాలుగు మండలాలైన భీమిలి, ఆనందపురం, పద్మనాభం, పెందుర్తిని జివిఎంసిలో విలీనం చేసే ప్రక్రియకు రంగం సిద్ధమైంది. భీమిలి నియోజకవర్గ పరిధిలోని మూడు గ్రామీణ మండలాలను జివిఎంసిలో కలిపేందుకు సిఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, నారాయణ సూత్రప్రాయంగా అంగీకారం తెలియజేశారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ బుధవారం రాత్రి విశాఖలో తెలిపారు. అవి విలీనమైతే 98 వార్డులతో విస్తరించిన ఉన్న జివిఎంసి పరిధి మారుతుంది. మళ్లీ వార్డుల విభజన ప్రక్రియ చేపట్టాల్సి ఉంటుంది.

బాలికకు పాంక్రియాస్ శస్త్రచికిత్స

ప్రమాదకరమైన కణితి తొలగింపు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎనిమిదేళ్ల బాలికకు దేశంలో మొట్టమొదటి పాంక్రియాస్ శస్త్రచికిత్స నిర్వహించి ప్రమాదకరమైన కణితిని తొలగించటంతో ఆ బాలిక తిరిగి పాఠశాలకు వెళ్తున్నట్లు కిమ్స్ ఆసుపత్రి చీఫ్ కన్సల్టెంట్, గ్యాస్ట్రో ఇండటెస్టినల్, హెపటో-బైలియరీ, పాంక్రియాటిక్ సర్జన్ డాక్టర్ మురళీధర్ నంబాడ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. విశాఖ నగరానికి చెందిన ఎనిమిదేళ్ల బాలిక తీవ్రమైన కడుపునొప్పితో ఆస్పత్రికి వచ్చిందని, గ్యాస్ట్రో ఎంటరాలజీ చీఫ్ డాక్టర్ ఆచంట చలపతిరావు మిగతా 2లో..

వార్త 7లో..

విశాఖలో కళారూపాలతో ఆకట్టుకున్న విభిన్న ప్రతిభావంతులు

విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం

దర్శించండి భక్తకోటికి ఆహ్వానం తరించండి

శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానము

బురుజుపేట, విశాఖపట్నం. ఫోన్ నెం. 2711725,

పండుగ పర్వదినములు

27-11-2025 మొదటి గురువారం
04-11-2025 రెండవ గురువారం
11-12-2025 మూడవ గురువారం
18-12-2025 ఆఖరి గురువారం

మార్గశిరమాస ప్రత్యేక పూజలు

1. మార్గశిర లక్ష్మీ వారం పంచామృతాభిషేకం రూ.10,000/-
2. మార్గశిర లక్ష్మీ వారం మినహా మిగతా రోజులలో పంచామృతాభిషేకం రూ.3,000/-
3. మార్గశిర క్షీరాభిషేకం లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో రూ.1,116/-

రథోత్సవం

తేది : 13-12-25 శనివారం సా॥ 4.00 గం॥లకు

వేదసభ & అర్చక సదస్సు : తేది : 07-12-2025 ఆదివారం సా॥ 5.00 గం॥లకు శ్రీ అమ్మవారి దేవాలయ మండపములో జరపబడును

నాదస్వర కచేరీ : తేది : 16-12-25 సా॥ గం॥ 4.00 గం॥లకు శ్రీ అమ్మవారి దేవాలయ మండపములో జరపబడును

సహస్ర ఘటాభిషేకం: తేది : 18-12-25 సా॥ గం॥ 4.00 గం॥లకు

అన్ని దానములలో కెల్లా అన్నదానం గొప్పది. అన్నదానమునకు మించిన దానం లేదు. కోటి కన్యాదానముల కన్న అన్నదానం గొప్పది.కావున నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగస్వాములు కండి అమ్మవారి కృపకు పాత్రులు కండి

Online A/c No. 060810011050085
Union Bank of India IFSC Code UBIN0806081

మార్గ శిరమాసోత్సవములు 2025

తేది: 21-11-2025 నుండి తేది: 19-12-2025 వరకు

అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

అష్టైశ్వర్య ప్రదాయని భక్తుల పాలిటి కల్పవల్లి అయిన శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారిని పవిత్ర మార్గశిర మాసములో దర్శించి తరించ ప్రార్థన

POS Machines : భక్తుల సౌకర్యార్థం శ్రీ అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తులకు నగదు రహిత దర్శన టిక్కెట్లు కొరకు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ద్వారా POS మెషిన్ల ఏర్పాటు చేయుట జరిగినది.

Online A/c No. 060810011006691
Union Bank of India, IFSC Code UBIN0806081

ప్రతిరోజు దర్శన వేళలు : ఉ॥ 6.00 నుండి 8.00 వరకు ఉ॥ 9.00 నుండి 11.30 వరకు మ॥ 12.45 నుండి 5.30 వరకు సా॥ 7.00 నుండి రా. 12.00 వరకు

మార్గశిర 3 లక్ష్మీవారం దర్శన వేళలు: 27-11-2025, 04-11-2025, 11-11-2025 ఉ॥ 2.30 నుండి 11.30 వరకు మ॥ 12.00 నుండి 5.30 వరకు సా॥ 7.00 నుండి రా. 12.00 వరకు

మార్గశిర ఆఖరి లక్ష్మీవారం దర్శనం వేళలు: 18-11-25 ఉ॥ 2.30 నుండి 11.30 వరకు మ॥ 12.00 నుండి 5.30 వరకు సా॥ 7.00 నుండి రా. 12.00 వరకు

మార్గశిర మాసం దర్శనములు వివరములు

1. మార్గశిరమాస గురువార విశిష్ట దర్శనం రూ. 500/- (మనిషికి ఒక్క ఇంటికి)
2. ప్రత్యేక దర్శనం రూ. 200/- (మనిషికి ఒక్క ఇంటికి)
3. శీఘ్ర దర్శనము రూ. 100/- (మనిషికి ఒక్క ఇంటికి)
4. ఉచిత దర్శనం రూ. 20/-లు (మనిషికి ఒక్క ఇంటికి)

శ్రీమతి కె.శోభారాణి
ఉప కలెక్టర్ & కార్యనిర్వాహణాధికారిణి

మొదటి పేజీ తరువాయి..

అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి

113, పెండింగ్ ట్రయిల్‌లో 689 కేసుల విషయంలో అధికారులు, పిపిలు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. బాధితులకు నిర్ణీత కాలంలో నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల విచారణ, దర్యాప్తు విషయంలో జాగ్రత్త వహించాలని, బాధితులకు అండగా నిలవాలని అన్నారు.

సఫాయి కర్మచారీలుగా పని చేసిన వారికి, వారి కుటుంబ సభ్యులకు ఉపాధి శిక్షణ అందించాలని, తద్వారా స్వయం ఉపాధి లేదా కంపెనీల్లో ఉద్యోగావకాలు కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వీరిని గుర్తించేందుకు ఇప్పటికే నిర్వహించిన సర్వే వివరాలను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరితగతిన వారందరికీ సెమ్స్, జిల్లా నైపుణ్య సంస్థల ద్వారా శిక్షణ ఇప్పించాలని సూచించారు. రైల్వే సంస్థలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల స్థితిగతులపై ప్రత్యేక పరిశీలన చేయాలని చెప్పారు. రుణ సదుపాయం కల్పనలో, గహ నిర్మాణ పథకాల్లో ప్రాధాన్యత ఇచ్చి సహకరించాలన్నారు. పని ప్రాంతాల్లో వారికి ప్రత్యేక వసతులు కల్పించాలని చెప్పారు. రైల్వే పరిధిలో సఫాయి కర్మచారీల సమస్యలపై సభ్యులు కొన్ని సమస్యలను ప్రస్తావించగా సానుకూలంగా స్పందించి చర్యలకు ఉపక్రమించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 37వ వార్డులో సులభ్ కాంప్లెక్స్ నిర్వహణ అధ్వానంగా ఉందని, నీరు లేదని కమిటీ సభ్యుడు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై స్పందించిన ఆయన నగర పరిధిలోని అన్ని సులభ్ కాంప్లెక్సులను పరిశీలించాలని, రన్నింగ్ వాటర్ ఏర్పాటు చేయాలని జివిఎంసి అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డిసిపిలు మణికంఠ, మేరీ ప్రశాంతి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె.రామారావు, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ సత్తిబాబు, విశాఖ ఆర్‌డిఒ సుధాసాగర్, పలువురు ఎసిపిలు, వివిధ విభాగాల అధికారులు, కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, రాంబాబు, ఆంజనేయ, మాలతి పాల్గొన్నారు.

బాలికకు పాంక్రియాస్ శస్త్రచికిత్స

ఎండోస్కోపిక్ అల్ట్రాసౌండ్ ద్వారా పరీక్షించి అత్యంత అరుదైన సాలిడ్ సూడోపాపిలరీ ఎపితెలియల్ నియోప్లాజమ్ (స్పెన్) అనే పాంక్రియాటిక్ కణితి ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. దేశంలో ఈ తరహా సమస్యకు శస్త్రచికిత్స జరిగిన అత్యంత చిన్నవయసు రోగిగా ఈ పాప చరిత్ర సృష్టించిందన్నారు. మూడు గంటల పాటు అత్యంత కచ్చితత్వంతో కీహోల్ సర్జరీ చేసి కణితి మొత్తాన్ని తొలగించగలిగామన్నారు. శస్త్రచికిత్స తర్వాత బాలిక చాలా త్వరగా కోలుకుందని, ఎలాంటి సమస్యలూ లేకపోవడంతో ఐదు రోజుల్లోనే పాపను ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశామని తెలిపారు. ఆమె స్కూలుకు వెళ్తూ చదువులో, ఆటలో చక్కగా రాణిస్తోందని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో ఇలాంటి సమస్యలు వచ్చినవారు ఇక పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. పిల్లలు, పెద్దలకు ఇలాంటి కీహోల్ శస్త్రచికిత్సల విషయంలో కిమ్స్ ఆస్పత్రి పేరు ప్రఖ్యాతులను ఈ శస్త్రచికిత్స మరింత పెంచిందని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సలో సర్జికల్ టీమ్ డాక్టర్ రవిచంద్రా రెడ్డి, డాక్టర్ గోపాలకృష్ణ పాల్గొన్నారన్నారు.

విద్యార్థికి స్మార్ట్ విజన్ గ్లాసెస్ అందిస్తున్న రాకేష్ ప్రసాద్

హెచ్‌ఎస్‌ఎల్ ఆధ్వర్యాన స్మార్ట్ విజన్ గ్లాసెస్ పంపిణీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని హిందుస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా దృష్టి లోపం ఉన్నవారికి అండగా నిలిచింది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కమాండర్ రాకేష్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన ఎస్‌హెచ్‌జి టెక్నాలజీస్ రూపొందించి, పేటెంట్ పొందిన 55 ఎఐ - ఆధారిత స్మార్ట్ విజన్ గ్లాసెస్‌ను బ్లైండ్ విజన్ ఫౌండేషన్ ద్వారా విశాఖపట్నంలోని దృష్టి లోపం ఉన్నవారికి పంపిణీ చేశారు. ఈ అధునాతన గ్లాసెస్ పూర్తి దృష్టి లోపం ఉన్న వ్యక్తులు తమ పరిసరాలను సులభంగా నావిగేట్ చేయడానికి, వారి స్వయంప్రతిపత్తిని పెంచడానికి సహాయపడతాయని తెలిపారు. బొబ్బిలిలోని ఆసియన్ బ్లైండ్ స్కూల్‌లోని 30 మంది దృష్టి లోపం ఉన్న పిల్లల సాధికారతకు హెచ్‌ఎస్‌ఎల్ మద్దతుగా నిలిచిందన్నారు.

అంధత్వ నివారణకు అధునాతన ఆర్ఒపి పరికరం

హెచ్‌ఎస్‌ఎల్ తన కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా విశాఖపట్నంలోని శంకర్ ఐ ఫౌండేషన్‌కు అత్యాధునిక రెటినోపతి ఆఫ్ ప్రిమెచ్యూరిటీ ఇమేజింగ్ పరికరాన్ని అందించింది. దీని విలువ రూ.18.64 లక్షలు. ఈ పరికరాన్ని బుధవారం శంకర్ ఫౌండేషన్‌లో హెచ్‌ఎస్‌ఎల్ డైరెక్టర్ కమోడోర్ రాకేష్ ప్రసాద్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ పరికరం శిశువులలో అంధత్వానికి దారితీసే రెటినోపతి ఆఫ్ ప్రిమెచ్యూరిటీ వంటి తీవ్రమైన కంటి సమస్యలను ముందుగా గుర్తించడానికి సమర్థవంతంగా పనిచేస్తుంది.

రాహుల్ గాంధీని స్టీల్‌ప్లాంట్‌కు తీసుకొస్తాం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : పార్లమెంటు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని త్వరలోనే విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌కు తీసుకొస్తామని ఎఐసిసి జాతీయ అధికార ప్రతినిధి సునీల్ అహిరా తెలిపారు. సంఘటన్ శ్రీ జన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయానికి ఆయన విచ్చేశారు. విశాఖ తూర్పు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. వారి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి వారి మనసులో ఉన్న అభిప్రాయం తెలుసుకొని, వారి అభీష్టం మేరకు మెజారిటీ నిర్ణయంతో పార్టీ జిల్లా అధ్యక్షున్ని ఎంపిక చేయడానికి తాను విశాఖ వచ్చానని చెప్పారు. జిల్లాలో నాయకులు పార్టీని వీడినా, క్యాడర్ చెక్కు చెదరలేదని, కొత్త డిసిసి ఎంపిక తరువాత పార్టీ బలోపేతంపై దృష్టి పెడతామని అన్నారు. విశాఖకు స్టీల్‌ప్లాంట్ కోహినూర్ వజ్రం లాంటిదని, దాన్ని ప్రైవేటుపరం చేయడం దారుణమని అన్నారు. ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలోనే ఉంచుతామని ప్రకటన చేసేంత వరకూ జిల్లాలో బిజెపి నాయకులను తిరగనీయకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

స్థానిక కాంగ్రెస్ నేతలతో సునీల్ అహిరా

కార్యక్రమంలో ఎపిసిసి పరిశీలకులు అమర్ జా బేగం, మార్టిన్ లూథర్, జమ్ము ఆదినారాయణ, పిసిసి ఉపాధ్యక్షులు వేగి వెంకటేష్, కమలాకర్, డిసిసి కో-ఆర్డినేటర్ ఎల్ఎన్.హాసిని వర్మ, తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రియాంక దండి, వి.సూర్యనారాయణ, గాయత్రి పాల్గొన్నారు. డాక్టర్ జి.పవన్ కుమార్, డాక్టర్ విక్రమ్, డాక్టర్ మల్లెల రాజేంద్ర ప్రసాద్, మహేష్ కాంగ్రెస్‌లో చేరారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ
- లోకో పైలట్ల దీక్షకు మద్దతు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చర్యలను కార్మిక సంఘాలన్నీ ఐక్యంగా వ్యతిరేకిస్తూ పోరాటం సాగించాలని ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ పిలుపునిచ్చారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దొండపర్తిలోని రైల్వే డిఆర్ఎం కార్యాలయం వద్ద ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన 48 గంటల నిరాహార దీక్ష కార్యక్రమం బుధవారంతో ముగిసింది. తొలుత ఈ దీక్షా శిబిరాన్ని శర్మ సందర్శించి మద్దతు తెలిపారు. లోకో పైలట్లకు 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, వీటిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పెన్షనర్లకు నష్టం కలిగించే రీవాల్యూషన్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ ఉమెన్ కన్వీనర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.మణి మాట్లాడుతూ రైల్వేలో పని చేస్తున్న మహిళలకు తగు వసతులు కల్పించాలన్నారు. రైల్వే యూనియన్ డివిజనల్ కో-ఆర్డినేటర్ పిఆర్ఎం.రావు మాట్లాడుతూ రైల్వేలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణం భర్తీ చేయాలన్నారు. కార్మికులు ఐక్యంగా సమస్యలపై పోరాడాలన్నారు. యూనియన్ డివిజనల్ అధ్యక్షులు ఎస్‌కె.చౌబే మాట్లాడుతూ రైల్వే లోకో సిబ్బంది సమస్యలను తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బివిఎస్‌వి.రాజు, వి.నర్సింగరావు, బ్రాంచి కార్యదర్శి ఎం.చిన్నోడు, సిఐటియు నాయకులు కెఎం.కుమార్ మంగళం పాల్గొన్నారు.

అంతర్ కళాశాలల క్రీడల్లో ఎఎంసి ప్రతిభ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : నవంబర్ 29, 30 తేదీలలో డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 26వ పురుషుల అంతర్ వైద్య కళాశాల క్రీడల పోటీలలో ఆంధ్ర మెడికల్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. వాలీబాల్ పోటీలో ప్రథమ స్థానం, టెన్నిస్‌లో తృతీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా బుధవారం ఆంధ్ర వైద్య కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులను కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ఎం.సంధ్యాదేవి, వైస్ ప్రెసిడెంట్ ఆర్.సునీల్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ నాయుడు ప్రతిభ చాటిన క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ ఎంఎస్ఎన్.పాత్రుడు, స్పోర్ట్స్ విభాగం కార్యదర్శి ఎన్.భాను సతీష్ పాల్గొన్నారు.

పెన్షనర్లు లైఫ్ సర్టిఫికెట్లు అందజేయాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలోని పెన్షనర్లు వార్షిక ధ్రువీకరణ (లైఫ్) సర్టిఫికెట్లను జనవరి 1 నుండి ఫిబ్రవరి 28లోపు ట్రెజరీ కార్యాలయాల్లో అందజేయాలని జిల్లా ఖజానా అధికారి కె.మోహనరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తద్వారా పెన్షన్ పొందడంలో ఇబ్బందులు ఎదురుకావని పేర్కొన్నారు. ఈ మేరకు పెన్షనర్ల అసోసియేషన్లు అవగాహన కల్పించాలని కోరారు.

చందక వీధిలో స్పోర్ట్స్ క్లబ్ ప్రారంభం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలోని 29వ వార్డు చందక వీధిలో సాయిబాబా గుడి పక్కన రూ.10.45 లక్షల జివిఎంసి నిధులతో అభివృద్ధి చేసిన స్పోర్ట్ క్లబ్‌ను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నియోజకవర్గ పరిధిలోని అన్ని రోడ్లనూ అభివృద్ధి చేశామన్నారు. కార్యక్రమంలో టిడిపి దక్షిణ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్, స్థానిక కార్పొరేటర్ ఉరుకుటి నారాయణరావు పాల్గొన్నారు.

విశాఖలో మోగ్లీ చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రోషన్ కనకాల హీరోగా, దర్శకుడు సందీప్ రాజ్ తెరకెక్కించిన మోగ్లీ చిత్రం ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆ చిత్ర యూనిట్ విశాఖ నగరంలో సందడి చేసింది. మీడియా సమావేశం నిర్వహించింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మించిన ఈ చిత్రంలో ప్రేమలోని నూతన కోణాన్ని చూపించబోతున్నట్లు తెలిపింది. హీరో రోషన్ కనకాల మాట్లాడుతూ మా 'మోగ్లీ' సినిమా ఒక యూనిక్ ఫిల్మ్ అని, సాధారణ యువకుడిగా తాను ఆ పాత్ర కోసం చాలా పరిశోధన చేశానని తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P.94/2023 in O.S.377/2019
Between:
Kasireddy Bhaskara Rao (died)
& 3 others ...D.Hrs/Plaintiffs
And
Bolem Akkanna Patrudu
...J.Dr/Defendant

వేలం ప్రకటన

పై నెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ మరియు ఖర్చులు రాబట్టునిమిత్తం పై జడ్జిమెంట్ డెటారు యొక్క ఈక్రింది షెడ్యూలు ఆస్థిని తేదీ. **19-12-2025**న వేలం వేయుటకు మహారాజశ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం తేదీ.**19-12-2025** ఉదయం గం॥ **10.30** ని॥ల నుండి **సా॥5.00 గం॥**ల మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొన దలచిన ఆసక్తిగలవారు పైతేదిన, పైతెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE OF PROPERTY

All that part and parcel of site measuring an extent of 104 Sq. yds or 86.957 Sq. Mts towards southern part of MIG Plot No.255 together with an RCC slabbed house consisting of ground, first and second floors bearing D.No.50-53-4/4, Old Asst. No. 46500/4531, New Asst. No. 1086100 108 covered by R.S. No. 6 part of Resapuvanipalem Village, situated at TPT Colony, Seethammadhara North, Extension Layout, Visakhapatnam-13 within the limits of G.V.M.C. and Joint Sub-Registrar's Office, Visakhapatnam, which is bounded as follows: **East:** Compound Wall of others, **South:** Apartment, **West:** Road, **North:** House bearing D.No. 50-53 -4/3 belongs to vendor K. Lakshmi Narasamma.

DHR Value: Rs. 60,00,000/-
Amin Value Rs. 90,00,000/-
J.Dr Value: Not furnished

P. RAMJI & M. (P) HEMALATHA
Advocates
Visakhapatnam. **Cell: 98481 63349**

IN THE HON'BLE COURT OF THE IV ADDL.DISTRICT JUDGE AT VISAKHAPATNAM
Between: **G.O.P.19/2025**
1. Vanapalli Venkata Kurma Rao
2. Vanapalli Jaya Surya ...Petitioners
And
Nil ...Respondents

PUBLIC NOTICE

It is informed to the public that the 1st petitioner i.e., Vanapalli Venkata Kurma Rao and his wife Vanapalli Sujatha they jointly purchased the schedule mentioned property/flat through Sale deed dt.05-03-2014 and registered as document No. 453/2014 in the office of SRO Gopalapatnam. The Vanapalli Sujatha died intestate on 07-11-2022 leaving behind the 1st petitioner i.e., husband and blessed with Two male children by name Vanapalli Jaya Surya and Vanapalli Mohit Naga Jayanth (minor). Now the petitioners filed GOP for granting permission to sell the petition schedule 1/6th share of minor son Vanapalli Mohit Naga Jayanth for his future needs like education etc. The above GOP stands posted to **12-12-2025**. If any person having objection, are hereby called upon to appear on above mentioned day at **10:30 A.M.**, either in person or through an Advocate before the Hon'ble Court, or else the matter will be heard and decided in their absence.

SCHEDULE OF THE PROPERTY

All that site measuring an extent of 29.85 sq.yds. or 24.958 sq.mts. being undivided and unspecified share out of 887.95 sq. yds. together with Residential Unit bearing Flat No.302 in SECOND FLOOR measuring 750 Sft. (inclusive of common areas) and 80 Sft. Car parking in Stilt Floor of SAROJINI DEVI ARCADE in Patta No. 66, Covered by S.No.30/3 of KRISHNARAYAPURAM Village within the limits of G.V.M.C., Gopalapatnam - S.R.O. Limits, Visakhapatnam District and total property **bounded by: East:** Others site, **South:** 30 Feet Road, **West:** Site belongs to M/s. Vensar Infrastructure India (P) Ltd, **North:** Site belongs to Pillala Appala Naidu and others constructed Houses.

Boundaries of Residential Unit bearing Flat No.302 in SECOND FLOOR: East: Open setback space, **South:** Common corridor, **West:** Flat No.301, **North:** Open setback space.

KURMA APPALA RAJU, Advocate
Opp: Dist. Court buildings
Visakhapatnam, **Cell: 98483 04200**

రఘురామను అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి- సీతమ్మధార.: బ్యాంకు రుణాలు ఎగేసి సిబిఐ కేసులో ఆర్థిక నిందితుడిగా ఉన్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజును తక్షణమే అరెస్టు చేయాలని విస్తృత దళిత సంఘాలు (విదసం) ఐక్య వేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బూసి వెంకటరావు డిమాండ్ చేశారు. బుధవారం అంబేద్కర్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ దళిత ఐపిఎస్ పివి.సునీల్ కుమార్‌పై వ్యక్తిగత కక్షతో ఉద్యోగం నుండి తొలగించాలని డిఒపిటికి రఘురామ పిర్యాదు చేయడాన్ని తప్పుబట్టారు. విండ్ పవర్ కార్పొరేషన్ పేరుతో ప్రభుత్వ ఆర్థిక సంస్థల నుండి 970 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకు నుండి రూ.826 కోట్లు రుణం తీసుకుని ఎగేసిన కేసులో 2022 జనవరిలో రఘురామపై సిబిఐ ఛార్జిషీటు వేసిందని,2024 మే నెలలో ఆస్తుల వేలానికి నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఆదేశించిందన్నారు. సిబిఐ కేసులో నిందితుడిగా ఉన్న రఘురామను రాష్ట్రపతి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.బిజెపిని వదిలేస్తే సమాన అధికార పంపిణీ సూత్రంతో పవన్ కల్యాణ్‌తో నడవడానికి దళితులకు అభ్యంతరం ఉందని స్పష్టం చేశారు. జాజి ఓంకార్ అధ్యక్షతన సమావేశం లో సోదదాసి సుధాకర్, బూల భాస్కరరావు, గుడివాడ ప్రసాద్, డి.నిర్మల, మేరుగ శేఖర్, ఆల్మండ అప్పారావు పాల్గొన్నారు..

నూతన జోన్ కార్యాలయాల ఏర్పాటుపై పరిశీలన

ప్రజాశక్తి- సీతమ్మధార. : జివిఎంసి పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన రెండు జోనల్ కార్యాలయాలలో ఒకదానిని ఏర్పాటుకు 51వ వార్డు మాధవధార వుడా లేఔట్‌లో నిర్మాణ దశలో ఉన్న జివిఎంసి నార్త్ జోన్ కార్యాలయాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ ప్రధాన ఇంజనీర్ సత్యనారాయణరాజును ఆదేశించారు. నార్త్ జోన్ కార్యాలయంలో అన్ని సదుపాయాలతో విధుల నిర్వహణకు కార్యాచరణకు సిద్ధం చేయాలని, వార్డు నెంబర్ 85లో రాజీవ్ గాంధీ కల్యాణ మండపంలో తాత్కాలికంగా అగనంపూడి జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటుకు ఈనెల 15 నాటికి పూర్తి చేసి సిద్ధం చేయాలని సూచించారు. బుధవారం మాధవధార వుడా లేఅవుట్, అగనంపూడిలో జోనల్ కార్యాలయాల ఏర్పాటుపై అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 51వ వార్డు మాధవధార వుడా లేఔట్‌లో నిర్మాణ దశలో ఉన్న మూడంతస్తుల భవనాన్ని పరిశీలించి భవన నిర్మాణ

అధికారులకు సూచనలు చేస్తున్న జివిఎంసి కమిషనర్

పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రధాన ఇంజనీర్‌కు ఆదేశించారు. తాత్కాలికంగా ఏర్పాటుచేసిన నార్త్ జోన్ కార్యాలయంలో అన్ని విభాగాలను , నియమించిన అధికారులు, ఉద్యోగుల కేటాయింపును పరిశీలించి , విధులకు కావలసిన ఫర్నిచర్, స్టేషనరీ, లైటింగ్ ,ఫ్యాన్స్ ,నేమ్ బోర్డ్స్, ఎంట్రెన్స్ గ్లోసైన్ బోర్డ్ ,కంప్యూటర్ సిస్టమ్స్, టేబుల్స్, చైర్స్ ,వీడియో కాన్ఫరెన్స్ సిస్టం, పార్కింగ్ స్పేస్ ,ల్యాండ్ స్కేప్ తదితర అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేయాలని ప్రధాన ఇంజనీర్‌కు, జోనల్ కమిషనర్ బి.రాము కు ఆదేశించారు.ఎన్ఎడి. కొత్త రోడ్డు సమీపంలో వెస్ట్ జోన్

దివీస్ నిధులతో శ్మశానవాటిక అభివృద్ధి

దివీస్ అభివృద్ధి చేసిన తూడెం శ్మశానవాటిక

ప్రజాశక్తి -తగరపువలస : భీమునిపట్నం మండలం చిప్పాడ దివిస్ లేబరేటరీ యాజమాన్యం సంస్థ ఆర్థిక సహకారంతో రూ. 13,15,390 నిధులతో తూడెం పంచాయతీ శ్మశాన వాటికలో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. శ్మశాన వాటిక లోపలికి వెళ్ళుటకు రహదారి ఏర్పాటు, వెయిటింగ్ హాల్ నిర్మాణం, గేట్ . ఆర్చ్, ప్రహరీ, మరమ్మతులు రంగులు వేయించడం వంటి అభివృద్ధి పనులను దివీస్ సిఎస్ఆర్ నిధులతో చేపట్టి గ్రామస్తులకు అప్పగించారు. సర్పంచ్ గాలి నరసాయమ్మ దివిస్ ప్రతినిధులు ఎ. శ్రీనివాస్,పి శేఖర్‌బాబు పాల్గొన్నారు.

ముగిసిన హనుమత్ వ్రతాలు

ప్రజాశక్తి- వేపగుంట : సింహాచలం పుణ్యక్షేత్రంలో కొండమెట్ల మార్గంలో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమత్ వ్రతాలు బుధవారంతో ముగిసాయి. మార్గశిర శుద్ధ ఏకాదశి నుంచి ప్రారంభమైన హనుమత్ వ్రతాలు బుధవారం మార్గశిర శుద్ధ త్రయోదశితో ముగింపు సందర్భంఆ ప్రత్యేకపూజలు హోమాలు నిర్వహించారు అధికసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు

రోడ్డు ప్రమాదంలో జర్నలిస్ట్ మృతి

సుంకర రాజా (ఫైల్)

ప్రజాశక్తి-సీతమ్మధార.: విశాఖ పత్రికారంగంలో బుధవారం తీరని విషాదం చోటుచేసుకుంది. ం తూర్పు నౌకాదళం నిర్వహించిన 'నేవీ డే' ప్రెస్ మీట్‌ను కవర్ చేయడానికి వెళ్లి, తిరిగి ఇంటికి వస్తుండగా కారు ఢీకొట్టిన ప్రమాదంలో సీనియర్ జర్నలిస్ట్, 'పబ్లిక్ స్పీచ్' పత్రిక ఎడిటర్, సుంకర రాజా అకాల మరణం జర్నలిస్ట్ లోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది..బుధవారం ఉదయం 'నేవీ డే' ప్రెస్ మీట్ కవర్ చేయడానికి వెళ్లిన సుంకర రాజా సహచర జర్నలిస్టులతో ఆప్యాయంగా గడిపారు. అనంతరం రామాటాకీస్ రోడ్డులోని తన ఇంటికి నడిచి వెళ్తుండగా మృత్యువు కారు రూపంలో దూసుకొచ్చింది. వేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో రాజా ప్రాణాలు కోల్పోయారు. 'పబ్లిక్ స్పీచ్' పత్రికకు ఎడిటర్‌గా వ్యవహరిస్తూనే, అదే పేరుతో డిజిటల్ ఛానల్‌ను రాజా విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గతంలో 'రాజ్ న్యూస్' కంట్రిబ్యూటర్‌గా పనిచేశారు. సుంకర రాజా కుటుంబానికి విశాఖ జర్నలిస్టులు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆరోగ్యం, హక్కులపై అవగాహన

ప్రజాశక్తి -భీమునిపట్నం : మహిళల హక్కులు, ఆరోగ్యం, భద్రత, స్వీయ రక్షణ, సమాన హక్కులపై బుధ వారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కల్పించారు పోలీస్ అత్యవసర సహాయం (100) , మహిళా హెల్ప్ లైన్ (1091), చైల్డ్ లైన్ (1098), మహిళల కోసం కౌన్సిలింగ్, సహాయం కోసం (181), అంబులెన్స్ సేవలు (108), సీనియర్ సిటిజన్ హెల్ప్ లైన్ (14567) , తది తర అంశాలపై వాసవ్య మహిళా మండలి, కుషాల్ మెటర్నల్, మెంటల్ హెల్త్ ప్రాజెక్ట్ కార్యకర్తలు బాలికలకు అవగాహన కల్పించారు

పౌష్టికాహారం, ఈవ్ టీజింగ్, శారీరక శుభ్రత తది తర అంశాలను వివరించారు కళాశాల ప్రిన్సిపాల్ పి రామ్ ప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు

నేడు నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి -గాజువాక : ఈనెల 4న గురువారం జివిఎంసి గాజువాక జోన్ పరిధిలో పలు వార్డుల్లో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నీటిసరఫరా విభాగం అధికారులు తెలిపారు. గాజువాక జోన్ పరిధిలో 64,65, :70, 71,72,73, 74, 76 వార్డులలో జివిఎంసి కుళాయిల ద్వారా నీటి సరఫరాకు అంతరాయాన్ని ఆయా ప్రాంతాల ప్రజలు గమనించాలని కోరారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -ఆనందపురం: : మండలంలో వేములవలస శ్మశానవాటిక రోడ్డు నుండి బంటుపల్లి గ్రామపంచాయతీ దొంతల వారి కల్లాల వరకు 1.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం స్థానిక జెడ్పిటిసి కోరాడ వెంకటరావు శంకుస్థాపన చేశారు. ప్రస్తుతం జనరల్ ఫండ్స్, నుంచి నిధులు మంజూరు చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కోన శ్రీనివాసరావు, ఎంపిటిసి కోరాడ అచ్యుత రాంబాబు, పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, మాజీ సర్పంచ్ బంటుపల్లి నాగరాజు, గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ బంటుపల్లి గోవిందరావు, బంటుపల్లి శ్రీనివాసరావు, మీసాల శంకర్రావు , బంటుపల్లి అప్పలరాజుపాల్గొన్నారు.

సెక్యూరిటీ ఎనలిస్ట్ కోర్సులో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి -భీమునిపట్నం : 18 నుంచి 35 ఏళ్ల లోపు వయసు కలిగిన డిగ్రీ, ఇంజినీరింగ్ డిప్లొమా పూర్తి చేసిన మహిళలకు స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో సెక్యూరిటీ ఎనలిస్ట్ కోర్సు లో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ మురళీకృష్ణ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు కళాశాల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ ఎస్ అన్నపూర్ణను సంప్రదించాలని సూచించారు.

ఆకట్టుకున్న గీతం వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-మధురవాడ :గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో నూతనంగా ప్రారంభించిన "టెక్నాలజీ ఎక్స్‌ప్లోరేషన్ అండ్ ప్రొడక్ట్ ఇంజనీరింగ్ (టెప్)" కోర్సులో భాగంగా ఇంజనీరింగ్ విద్యార్థులు తమలోని వినూత్న ఆలోచనలను ఆకర్షణీయమైన ఇంజనీరింగ్ నమూనాల రూపంలో బుధవారం ప్రదర్శించారు. విద్యార్థులు అధునాతన ఉపకరణాలతో పాటు 3డి ప్రింటింగ్, డ్రిల్లింగ్, కటింగ్, గ్రైండిరగ్, స్మార్ట వ్యవసాయ పద్ధతులు ఉపయోగించి రైతులకు ఉపయోగ పడే పరికరాలు, ఇనుము, ప్లాస్టిక్‌లు, చెక్కతో సాంకేతిక ఉత్పత్తులను రూపొందించి యువ ఆలోచనలను చాటిచెప్పారు. గీతం ఇంజనీరింగ్ విద్యార్థులు దాదాపు 150 మంది బృందాలుగా ఏర్పడి దాదాపు 32 కి పైగా సాంకేతిక ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచారు.

అగ్ని ప్రమాదాలలో రక్షించే రోబోట్, వర్షపునీటిని నిల్వచేసే పరిజ్ఞానం, స్మార్ట్ క్రీడా పరికరాలు, అంధులకు మార్గం చూపించే పరికరాలు, సౌర్యశక్తితో నడిచే పరికరాలు, ఎలక్ట్రికల్‌తో నడిచే గోకార్ట్ వాహనం, టెస్ట్‌ట్యూబ్‌లను శుభ్రంచేసే వాషింగ్ మిషన్లు, ఆకర్శణీయ వ్యవసాయ ఉపకరణాలు, పనిముట్లు, తీర ప్రాంతాల పరిశుభ్రతకు ఉపయోగించే యంత్రాలు, వరదముప్పును గుర్తించే వంతెనలు పరికరాలు, స్మార్ట్ పార్కింగ్, సౌర యంత్రాలను శుభ్రపరిచే సామగ్రి, చేతి సంజ్ఞల ఆధారంగా పనిచేసే రోబోట్‌లు, వైద్య రంగంలో



విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు నమూనాలు

ఉపయోగపడే రోబో చేతి నమూనాలు ,యంత్రాలను ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థులు తమ కోర్సులో అభ్యసించిన అంశాల ఆధారంగా సెన్సార్‌లు, మోటార్‌లు, మైక్రో కంట్రోలర్‌లను తప్పనిసరిగా ఉపయోగిస్తూ అవసరమైన చోట 3డి ప్రింటింగ్ ద్వారా తమ సాంకేతిక నమూనాలను ప్రదర్శనలో ఉంచారు.

గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు వైజ్ఞాని ప్రదర్శనలో పాల్గొని, విద్యార్థులను అభినందించారు. గీతం మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.రాజేశ్వరరెడ్డి, నగరంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, అధ్యాపకులు లు పాల్గొన్నారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ నమూనాలను గుర్తించి నగదు బహుమతులు, సర్టిఫికెట్లను అందజేశారు.

నేరాలు ఘోరాలు

ఎసిబి వలలో ఎఎస్ఒ

ఎసిబికి పట్టుబడిన ఎఎస్ఒ కృష్ణ

ప్రజాశక్తి -గాజువాక : రేషన్ బియ్యంతో పట్టుబడిన ఆటోలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విడుదల చేసేందుకు లంచం తీసుకుంటూ సర్కిల్-3 అసిస్టెంట్ సివిల్‌సప్లయి ఆఫీసర్ (ఎఎస్ఒ) టి.కృష్ణ బుధవారం అవినీతి నిరోధకశాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. దీనికి సంబంధించిన వివరాలివి. గాజువాక ప్రాంతంలో ఆరు నెలల క్రితం రేషన్ బియ్యంతో రెండు ఆటోలను పౌరసరఫరాల విభాగం అధికారులు పట్టుకున్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు. పట్టుబడిన ఆటోలను విడుదల చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత ఎఎస్ఒకు ఆదేశించారు. అయితే రెండు ఆటోల విడుదలకు ముడుపులు డిమాండ్ చేస్తూ ఎఎస్ఒ కృష్ణ నెలరోజులుగా వాయిదా వేస్తూ వస్తున్నాడు. దీనంతో బాధితులు ఎసిబిని ఆశ్రయించగా, వారి సూచనల మేరకు బుధవారం మధ్యాహ్నం రూ.పది వేలు లంచం తీసుకుంటు ఒడగా ఎఎస్ఒ కృష్ణను పట్టుకున్నారు. దీనిపై ఎసిబి డిఎస్పి రమణ మూర్తి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏలేరు కాలువలో బాలుడు గల్లంతు

సబ్బి రిత్విక్ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం ఉగ్గినపాలెం గ్రామం వద్ద ఏలేరు కాలువలో స్నానానికి దిగి సబ్బి రిత్విక్ (7) అనే బాలుడు గల్లంతైనట్లు కశింకోట సీఐ అల్లు స్వామినాయుడు బుధవారం తెలిపారు. సిఐ తెలిపిన వివరాలు ప్రకారం... అచ్యుతాపురం మండలం కొండకర్ల గ్రామానికి చెందిన సబ్బి రిత్విక్ (7) కుటుంబ సభ్యులతో ఉగ్గిన పాలెం గ్రామానికి వచ్చారు. బుధవారం ఉదయం తన బంధువు లక్షత్‌తో కలిసి రిత్విక్ గ్రామానికి సమీపంలోని ఏలేరు కాలువలో స్నానానికి దిగారు. లోతు కావడంతో ఇద్దరు మునిగిపోయారు. ఇది గమనించిన సమీపంలో ఉన్న యువకుడు లక్షిత్‌ను కాపాగా, రిత్విక్ కాలువలో మునిగిపోయాడు. దీంతో పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు, ఎస్ఐ మనోజ్ కుమార్, పోలీస్ సిబ్బంది, అనకాపల్లి అగ్ని మాపక శకటం సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. అయినా బాలుడి ఆచూకీ లభ్యం కాలేదు. కశింకోట తహశీల్దార్ తిరుమలరావు, ఆర్ఐ రమేష్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. శ్రీను, రోహిణి దంపతులకు ఇద్దరు కుమారులు కాగా రిత్విక్ పెద్ద కుమారుడు. తండ్రి శ్రీను శబరిమల యాత్రకు వెళ్లారు. ఈ సమయంలో ఈ సంఘటన చోటుచేసుకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు విలపించారు.

ప్రమాదంలో కాంట్రాక్టు కార్మికుడు మృతి

ప్రజాశక్తి-ఉక్కునగరం :స్టీల్ ప్లాంట్ ఎంజిఎం యార్డ్‌లో బుధవారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఒక సూపర్‌వైజర్ మృతి చెందిన ఘటన నగరంలో కలకలం రేపింది. ఘటనపై కేసు నమోదు చేసిన స్టీల్‌ప్లాంట్ పోలీసులు తెలిపిన వివరాలివి. స్టీల్‌ప్లాంట్ ఎంజిఎం యార్డులో బుధవారం మధ్యాహ్నం, ఎం9 ట్రాక్ వద్ద తప్పులు తొలగిస్తుండగా, మింథి ప్రాంతనికి చెందిన కాంట్రాక్టు సూపర్‌వైజర్ కుడిరెల్ల సూర్యారావు (68) ఎం10 ట్రాక్‌పై నిలబడి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఇదే సమయంలో వాగన్ బ్రిడ్జ వైపు నుంచి ఒక రైల్వే వాగన్‌ను పుష్ చేస్తూ ట్రాక్‌పైకి వచ్చి, అదుపుతప్పి నేరుగా సూర్యారావును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మరణించారు. ప్రమాదసమయంలో స్టీల్‌ప్లాంట్ ట్రాఫిక్ డిపార్ట్‌మెంట్ తులసి ఇంజినీరింగ్ వర్క్స్ కాంట్రాక్ట్ సంస్థలో పోర్సిలిన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బొత్సా అప్పలనాయుడు విషయాన్ని సహోద్యోగులతో పాటు ఉన్నతాధికారులకు తెలిపారు. ఘటనపై అప్పల నాయుడు ఫిర్యాదు ఆధారంగా స్టీల్‌ప్లాంట్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ. పి.,శంకరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

కాంగ్రెస్ పూర్వ వైభవానికి కసరత్తు

సమావేశంలో మాట్లాడుతున్న ఎఐసిసి పరిశీలకులు సునీల్ అహిర్

ప్రజాశక్తి-ఆనందపురం: కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పని చేయాలని ఎఐసిసి పరిశీలకులు సునీల్ అహిర్ సూచించారు. బుధవారం వేములవలసలోని శుభశ్రీ కళ్యాణ మండపంలో భీమిలి నియోజకవర్గ ఇంచార్జి సవరవిల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో కీలక పథకాలుఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, 108 ఎమర్జెన్సీ సేవలు, ముఖ్య ప్రాజెక్టుల నిర్మాణాలుచేపట్టామని, అనంతరం వచ్చిన ప్రభుత్వాలు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చినా, వాటిని అమలు చేయలేదన్నారు. దీన్ని ప్రజల్లోకి తీసుకెళితే కాంగ్రెస్‌కు గత వైభవం వస్తుందన్నారు. కార్యకర్తలు గ్రామాల వారీగా పర్యటించి పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలు, విజయాలను ప్రజలకు వివరించాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. పిసిసి అబ్జర్వర్ మార్గన్ లూథర్, అమరహ బేగ్, జమ్ము ఆదినారాయణ, జిల్లా ఇంచార్జి అద్దాల వెంకట వర్మరాజు, డిసిసి వైస్‌ప్రెసిడెంట్ పడాల రమణ పాల్గొన్నారు.

కిక్‌బాక్సింగ్‌లో పవన్ సతీష్‌కు స్వర్ణం

పతకాలతో పవన్ సతీష్

ప్రజాశక్తి -తగరపువలస: కిక్ బాక్సింగ్ ఫెడరేషన్ వాకో ఇండియా ఆధ్వర్యంలో ముంబై ఈస్ట్ అందేరి ఇండోర్ స్టేడియంలో ఇటీవల జరిగిన ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో సంగివలసకు చెందిన ఎం.వెంకటపవన్ సతీష్‌కుమార్ 51-53 కిలోల విభాగంలో బంగారు పతకం గెలుచుకొని సత్తా చాటారు. ఈ టోర్నమెంట్ గెలుపుతో వచ్చే సంవత్సరం జరగబోయే ఇంటర్నేషనల్ పోటీలలకు పవన్ సతీష్ ఎంపికయ్యాడు. గోపాలపట్నంలోని డాక్టర్ ఇలైటి డయాగ్నోస్టిక్స్ రేడియాలజీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్.త్రిపుర, తోటి ఉద్యోగుల ప్రోత్సాహంతోనే తానీ స్థాయికి చేరుకున్నానని పవన్ సతీష్ తెలిపారు. అందించి తన విజయానికి సాయపడ్డారు. డాక్టర్ .ఇలైటి డైగ్నోష్టిక్స్ యాజమాన్యం అభినందించారు.

సన్‌రైజ్‌లో ఉచిత ఒపిడి సేవలు

వార్షికోత్సవం సందర్భంగా టెస్ట్‌లపై సగం రాయితీ

ఉచిత ఒపిడి సేవలు అందిస్తున్న వైద్యులు

ప్రజాశక్తి- గాజువాక: సన్‌రైజ్ చిల్డ్రన్ హాస్పిటల్, కరాస బ్రాంచ్ దశమ వార్షికోత్సవం సందర్భంగాఈ నెల ఒకటి నుంచి పదో తేదీ వరకు పిల్లలకు ఉచిత ఒపిడితోపాటు వివిధ పరీక్షలపై 50శాతం రాయితీ ఇవ్వనున్నట్లు ఆసుపత్రి ఎండి డాక్టర్ టి.తిరుపతిరావు ప్రకటించారు. అలాగే అగనంపూడిలోని సన్‌రైజ్ హాస్పిటల్ బ్రాంచ్ ఏడాది పూర్తయిన సందర్భంగా అక్కడ కూడా ఇదే రాయితీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈనెల ఒకటి నుంచి మూడురోజులుగా అందుబాటులో ఉన్న ఉచిత ఒపిడి సేవలను ఆయా ప్రాంతాల ప్రజలు విశేషంగా వినియోగించుకుంటున్నారన్నారు. పదో తేదీ వరకు అందుబాటులో ఉన్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ తిరుపతిరావు కోరారు.

నిర్దేశిత లక్ష్యసాధనకు పట్టుదలతో కృషి

పౌరగ్రంథాలయ సందర్శనలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

కలెక్టర్‌ను సత్కరిస్తున్న గ్రంథాలయ ప్రతినిధులు

ప్రజాశక్తి-సీతమ్మధార : ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు పట్టుదలతో కృషి చేయా జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర్‌ప్రసాద్ అన్నారు. బుధవారం విశాఖ పౌర గ్రంథాలయాన్ని సందర్శించారు. కార్యదర్శి డిఎస్ వర్మ, లైబ్రేరియన్ దుర్గారాణి గ్రంథాలయంలో వివిధ విభాగాలను పరిచయం చేశారు. అనంతరం ఉద్యోగార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశనుండి ఐఎఎస్ సాధించేవరకు తన జీవన ప్రస్థానంలోని పలు అంశాలను వివరించారు సాధారణ విద్యార్థి అయిన తాను ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న తల్లిదండ్రుల మార్గదర్శనం ప్రోత్సాహంతో కఠోర్‌శ్రమతో ఈ స్థాయికి ఎదిగానన్నారు ఐఎఎస్ వంటి ఉన్నత లక్ష్యం సాధనకు విద్యార్థి దశ నుంచి నిరంతర శ్రమతోపాటు ఆత్మ విశ్వాసం ఉండాలన్నారు. అతి విశ్వాసం కూడదన్నారు. వివిధ అంశాలపై మౌలిక పరిజ్ఞానం సమకూర్చుకోవడానికి ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్, మౌఖిక ఇంటర్వ్యూ ఇలా వివిధ దశల్లో సన్నద్ధతపై శాస్త్రీయంగా విశ్లేషించారు. గ్రంథాలయంలో చదువుకోవడానికి ఉత్తమ వాతావరణం ఉందని, దీన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం కలెక్టర్‌ను కార్యదర్శి వర్మ, కార్యదర్శి డాక్టర్ డివి సూర్యారావు సన్మానించారు.

బాధితులకు పునరావాసం కల్పించండి

రోడ్డు ఆక్రమణల తొలగింపుపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

అధికారులకు సూచనలు చేస్తున్నఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి-తగరపువలస : స్థానిక తగరపువలస బైపాస్ విశాఖపట్నం వెళ్లే రహదారి పక్కన తొలగింయిర రోడ్డు ఆక్రమణ బాధితులకు పునరావాసం కల్పించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కమిషనర్‌ను ఆదేశించారు. రోడ్డు విస్తరణలో నష్టపోయిన 12మంది బాధితులు రెండో వార్డు సంగివలస చెరువు పక్కన వేసుకున్న దుకాణాలు జాతీయరహదారికి ఆటంకంగా ఉండడంతో వాటి తొలగింపునకు హైవే అథారిటీ, జివిఎంసి అధికారులు సన్నద్ధమౌతున్న నేపథ్యంలో అక్కరమని మంగరాజు నాయకత్వంలో బాధితులు తొలగింపు అడ్డుకున్నారు. వార్డు కార్పొరేటర్ గాడ్ చిన్ని కుమారి లక్ష్మి సమస్యను విన్నవించడంతో బుధవారం ఎమ్మెల్యే గంటా ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, ఆక్రమణ తొలగింపులో నష్టపోయిన నిజమైన బాధితులను గుర్తించి వారికి వేరేచోట పునరావాసం కల్పించాలన్నారు. రోడ్డు పక్క ఆక్రమణలను తొలగించాలని సూచించారు. చెప్పారు.తగరపువలస లో మరో ప్రాంతంలో స్థలం కేటాయించాలి అని బాధితులు డిమాండ్ చేశారు.జెడ్‌పి అయ్యప్ప నాయుడు, సిఐ తిరుమలరావు. రెవెన్యూ అధికార్లు పాల్గొన్నారు

చందన దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి- వేపగుంట : సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో బుధవారం మొదటి విడత చందన దీక్షలు ప్రారంభమయ్యాయి. వందలాది మంది భక్తులకు చందన మాలాధారణ చేయగా, వారికి ఇఒ ఎస్.సుజాత మాలలను అందజేశారు. ఆలయ స్థానాచార్యుల పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు ఆధ్వర్యంలో చందనదీక్షలకు శ్రీకారం చుట్టారు. ముందుగా ఇఒ ఎస్ సుజాత, స్థానాచార్యులు డాక్టర్ టిపి, రాజగోపాల్, ఎఇఒ కె తిరుమలేశ్వరరావు ప్రధానార్చకులు, అర్చకులు, వేద పండితులు, నాదస్వర బృందం, ఇతర సిబ్బందితో స్వామి సన్నిధి నుండి మాడ వీధులలో ఊరేగింపు ప్రదక్షిణ నిర్వహించారు. కార్యక్రమంలో పర్యవేక్షణాధికారి సత్య శ్రీనివాస్, కె. వెంకటేశ్వరరావు, పిఆర్ఒ పాల్గొన్నారు.

ఆర్థో చికిత్సల్లో కేర్ ముందడుగు

డాక్టర్ స్నీర్‌ను అభినందిస్తున్న కేర్ ఆర్థోపెడిక్ వైద్యబృందం

ప్రజాశక్తి - ఆరిలోవ : తూర్పు భారతదేశంలో కచ్చితత్వంతో కూడిన జాయింట్ రీప్లేస్‌మెంట్, రోబోటిక్ ఆర్థోపెడిక్ చికిత్సను మరింత అభివృద్ధి చేసే దిశగా విశాఖలోని కేర్ ఆసుపత్రి ముందడగు వేసింది. ఆహ్వానం మేరకు ఇజ్రాయిల్ టెల్ అవీవ్ మెడికల్ సెంటర్‌కు చెందిన అడల్ట్ రీకన్‌స్ట్రక్షన్ యూనిట్ డైరెక్టర్, అంతర్జాతీయ ఖ్యాతిగాంచిన ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ నిమ్రోడ్ స్నీర్ బుధవారం కేర్ ఆసుపత్రిని సందర్శించారు. శస్త్రచికిత్సలో కచ్చితత్వాన్ని పెంపొందించడం, ప్రపంచ వ్యాప్తంగా అనుసరించే ఉత్తమ వైద్య విధానాలను నేర్చుకునే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కేంద్రీకృత జ్ఞాన మార్పిడి కార్యక్రమంలో భాగంగా డాక్టర్ స్నీర్ సందర్శనకు ముఖ్య కారణమని కేర్ వైద్యులు తెలిపారు. హిప్, మోకాలి కీళ్ల మార్పిడి, స్పోర్ట్స్ మెడిసన్ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ స్నీర్ అనుభవాలు ఆర్థోపెడిక్ సర్జన్లకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. సందర్శనలో భాగంగా డాక్టర్ స్నీర్ కేర్ ఆసుపత్రిలో జరిగిన మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను ప్రత్యక్షంగా పరిశీలించారు. శస్త్రచికిత్స విధానం, వైద్య బృందం పనితీరు అభినందనీయమని డాక్టర్ స్నీర్ అన్నారు. కేర్ ఆస్పిటల్స్ సీనియర్ ఆర్థోపెడిక్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రవిచంద్ర మాట్లాడుతూ కేర్ ఆర్థోపెడిక్ బృందానికి డాక్టర్ స్నీర్ అద్భుతమైన మార్గదర్శకత్వం అందించినట్లు తెలిపారు. కేర్ ఆసుపత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుభాష్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ స్నీర్ కేర్ ఆసుపత్రిని సందర్శన ద్వారా. శస్త్రచికిత్సల అనుభవాలు, వైద్య అవగాహనా చర్చల ద్వారా ఆర్థోపెడిక్ సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపయోగపడతాయన్నారు.

క్రీడా, సాంస్కృతిక పోటీల లోగో ఆవిష్కరణ

ప్రజాశక్తి- సీతమ్మధార : భావి భారత పౌరులను మేధావులుగా తీర్చిదిద్దడంలో ఎస్ఎఫ్ఎస్ స్కూల్స్ మేటిగా నిలుస్తున్నాయని సినీ నటులు ఐనవోలు ప్రసన్న కుమార్ అన్నారు. బుధవారం సీతమ్మధార ఎస్ఎఫ్ఎస్ స్కూల్లో ఈనెల 27 నుంచి మూడు రోజులపాటు జరగనున్న రాష్ట్రస్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీల లోగోను పలువురు అతిథులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి.మనోజ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలకు తమ స్కూలు ఆతిథ్యం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్‌కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజ్ పట్నాయక్ సారథ్యంలో తమ స్కూలు విద్యార్థులు కర్ణాటక, న్యూఢిల్లీ, ఒడిస్సా, థాయిలాండ్, ఇండోనేషియా, మలేషియా వంటి ప్రాంతాల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి సాంస్కృతిక ఉత్సవాల్లో పాల్గొన్నారన్నారు. విభిన్న క్రీడాంశాల్లో పలు రికార్డ్స్‌తో పతకాలను కైవసం చేసుకున్నారన్నారు.జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు, పిల్లల అభిరుచులకు అనుగుణంగా బాలలను విభిన్న అంశాల్లో ఫాదర్ మనోజ్ సారథ్యంలో తీర్చిదిద్దుతున్నారన్నారు. లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో చిత్ర నటులు గాయకుడు ఆర్.వి. సత్యనారాయణ పాల్గొన్నారు. లోగో ఆవిష్కరణ అనంతరం వందలాది బెలూన్స్ గాలిలోకి వదిలారు. జానపద, శాస్త్రీయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఫ్లాష్ మాబ్ అలరించింది.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న మేయర్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 96 వ వార్డులో రూ.3.53 కోట్లతో పలు అభివృద్ధి పనులకు బుధవారం స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. 96వ వార్డులో రూ. 1.55కోట్లతో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవనం, రూ. 1.98కోట్లతో బృందావన్ గార్డెన్స్ లో 1,60 ఎకరాల్లో స్పోర్ట్స్ థీమ్ పార్క్‌కు శంకుస్థాపన చేశారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి, తమ టెర్మ్‌లోనే ప్రారంభిస్తామని మేయర్ వెల్లడించారు.కార్యక్రమంలో జివిఎంసి ఇంజనీరింగ్ విభాగం ఇఇ దిలీప్, డిఇఇ ప్రవీణ్,97వ వార్డు కార్పొరేటర్ వసంత శంకరరావు, పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ అయితే సింహాచలం, ఎఎంసి డైరెక్టర్ ఆర్ఎస్ నాయుడు ఎంపిటిసి గొల్లవిల్లి రమణ, గొర్లె అప్పారావు, కిల్లి రమేష్, ఆళ్ల రమేష్ పాల్గొన్నారు

పవన్ వ్యాఖ్యలను వక్రీకరించొద్దు

ప్రజాశక్తి-పెందుర్తి: ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను తప్పుదోవ పట్టించేలా తెలంగాణకు చెందిన కొందరు రాజకీయ నాయకులు ఆయనను తక్కువ చేయాలని చూస్తున్నారని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. బుధవారం క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ,కోనసీమ కొబ్బరి తోట్లకు దిష్టి తగిలిందని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలకు వక్ర భాష్యాలు చెబుతూ లబ్ధి పొందాలనుకోవడం సరికాదని, ఇకనైనా తప్పుడు ప్రచారాలను విరమించుకోవాలని హితవు పలికారు

జగన్‌తో కెకె.రాజు భేటీ

జగన్‌తో కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార : వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అమరావతిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు కెకె.రాజు కలిశారు. విశాఖ లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, తాజా రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు.

రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలి

జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్

ప్రజాశక్తి-బుచ్చెయ్యపేట : రైతులుసాగులో రసాయనిక ఎరువుల వాడకాన్ని క్రమేపీ తగ్గించాలని, ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ అన్నారు. బుధవారం కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన మండల స్థాయి రైతన్నా మీకోసం వర్క్‌షాప్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం దృష్ట్యా మోతాదుకు మించి ఎరువులు, క్రిమిసంహారక మందులు వాడకం చేపట్ట వద్దు సూచించారు. గాలి, నీరు, ఆహారం కలుషితం కాకుండా చూసుకోవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు మాట్లాడుతూ చోడవరం నియోజకవర్గాన్ని అగ్రికల్చరల్ హబ్‌గా రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆశాదేవి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి వై శ్రీనివాస్, తహసీల్దార్ ఎం లక్ష్మి, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, సర్పంచ్ ఆడి సత్తిబాబు, మండల వ్యవసాయాధికారి భాస్కరరావు, కెవికె శాస్త్రవేత్తలు నక్కా సత్తిబాబు, రాజ్ కుమార్, కిషోర్ కుమార్, సౌజన్య, వియ్యపు అప్పారావు, దేవర అప్పారావు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్, చోడవరం ఎమ్మెల్యే

అనకాపల్లి : మండలంలోని బగులవాడ గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం సర్పంచ్ అధ్యక్షతన జరిగింది. వ్యవసాయ సహాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మనిషికి రక్త పరీక్ష ఎటువంటిదో భూమికి భూసార పరీక్ష అటువంటిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి విజయ్, ఆర్ఎఆర్ఎస్ ఏడిఆర్ డాక్టర్ ముకుందరావు, పశు సంవర్థక శాఖ డాక్టర్ రామారావు, ఉద్యాన శాఖ అధికారి లావణ్య, ఆత్మ ఏటిఎం రామకృష్ణ పాల్గొన్నారు.

యలమంచిలి టౌన్ : యలమంచిలి మున్సిపాలిటీ, తెరువుపల్లి రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ అధికారి మోహన్‌రావు ఆధ్వర్యాన రైతన్నా మీకోసం వర్క్‌షాపు జరిగింది. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నారాయణరావు, తుమ్మపాల పెద్ద శ్రీను, భోజ జయరాం, కొండలరావు, కామేశ్వరరావు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

ఆనందపురం : మండలం బోని గ్రామంలో 'రైతన్న మీ కోసం' సమగ్ర ప్రణాళిక కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని రైతుల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కరిమిన రామస్వామి నాయుడు, జనసేన నాయకులు పాశరి శీను బాబు, చిక్కాల విజయబాబు, సోరాల వరప్రసాద్, బీఆర్‌బీ నాయుడు, జడ్పిటిసి గాడు వెంకటప్పుడు, మాజీ ఎమ్మెల్సీ రామారావు, ఎస్‌డిసి జ్ఞాన వేణి, పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

జాతీయస్థాయి రగ్బీ పోటీలకు చౌడువాడ విద్యార్థులు

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు దుక్కా వర్షిణి, భీమరశెట్టి పుణ్యవతి అండర్-14 బాలికల జాతీయ స్థాయి రగ్బీ జట్టుకు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని హెచ్ఎం జీవీ.రమణరాజు బుధవారం విలేకరులకు తెలిపారు. గత నెల 30 నుంచి ఈ నెల 3 వరకు కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగిన అండర్-14 బాలికల రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో ఉమ్మడి విశాఖజిల్లా తరపున తమ స్కూల్ నుంచి వర్షిణి, పుణ్యవతితో పాటు ఎస్.లావణ్య, పి.శ్రీజ పాల్గొన్నారని చెప్పారు. ఈ పోటీల్లో అద్భుతమైన ఆటతీరు కనబరచడం ద్వారా విశాఖజిల్లా రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్లో అత్యధిక ట్రైస్(గోల్స్) చేసిన ప్లేయరుగా వర్షిణి నిలిచినట్లు చెప్పారు. జాతీయ స్థాయి కోచ్ కె.వెంకటరావు ఆధ్వర్యంలో కోచింగ్ క్యాంప్ నిర్వహించి రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కి పంపించినట్లు తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నాటు సారా విక్రయిస్తున్న మహిళ అరెస్టు

ప్రజాశక్తి-కె.కోటపాడు : నాటు సారా అమ్ముతున్న మహిళను అదుపులోకి తీసుకొని కోర్టుకు తరలించామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కెవి.పాపనాయుడు తెలిపారు. మండలంలోని శృంగవరం శివారు కొత్త భూమి గ్రామంలో దూంగ నాగరాజు నాటు సారా అమ్ముతున్నారని సమాచారం మేరకు బుధవారం ఆయన గృహంలో ఎక్సైజ్ పోలీసులు తనిఖీ చేశారు. ఆ ఇంటిలో నాటు సార అమ్ముతున్న దూంగ భవాని అదుపులో తీసుకున్నారు. 27 లీటర్ల నాటు సారా, 13.5 బెల్లం, 15 కేజీల అమ్మోనియా పట్టుబడింది. భవానిపై కేసు నమోదు చేసి చోడవరం కోర్టుకు తరలించారు. నాగరాజు కొరకు వెతకగా ఆయన పరారీలో ఉన్నాడు.

ముద్దాయికి రెండు నెలల జైలు

ప్రజాశక్తి-చోడవరం : కోర్టు వాయిదాకు తీసుకురాగా, కోర్టు సిబ్బంది కళ్ళు కప్పి న్యాయస్థానం నుండి పరారైన చీడికాడ మండలం అర్జునగిరి గ్రామానికి చెందిన బూరె చిలుకు అనే వ్యక్తికి చోడవరం ఏపీఎఫ్ఎంసిఎం జడ్జి కోర్టు న్యాయమూర్తి పి.హరిప్రియ రెండు నెలలు సింపుల్ ఇంప్రిజన్‌మెంట్ జైలు శిక్షతోపాటు 2000 రూపాయలు జరిమానా విధించారు.

మునగపాకను అనకాపల్లి రెవెన్యూ డివిజన్‌లోనే కొనసాగించాలి

ప్రజాశక్తి-మునగపాక : మునగపాక మండలాన్ని అనకాపల్లి రెవెన్యూ డివిజన్లోనే కొనసాగించాలని, లేకుంటే ఎలమంచిలి కేంద్రంగా కొత్త రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వైసిపి ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త బొడేడ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో పలువురు ప్రజా ప్రతినిధులతో బుధవారం ర్యాలీ నిర్వహించి ఆందోళన చేపట్టారు. అనంతరం స్థానిక తహసీల్దార్ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలు అనకాపల్లికి 1 నుండి 9 కిలోమీటర్ల లోపు ఉన్నాయని, ఈ మండలాన్ని 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న నక్కపల్లిలో కలపడం వలన అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, సర్పంచ్ దిమ్మల అప్పారావు పాల్గొన్నారు.

ఇద్దరు డిప్యూటీ ఎంపిడిఓలు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-బుచ్చెయ్యపేట : బుచ్చెయ్యపేట మండల పరిషత్‌కు నియమితులైన ఇద్దరు డిప్యూటీ ఎంపీడీవోలు బుధవారం విధుల్లో చేరారు. పెందుర్తి మండలం, ఎస్ఆర్.పురం (గ్రేడ్ -1 పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న అనకాపల్లి లక్ష్మణరావు ఉద్యోగోన్నతిపై డిప్యూటీ ఎంపీడీఓ (పంచాయతీ విభాగం)గా బాధ్యతలు చేపట్టారు. అలాగే అనకాపల్లి డిపిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అంబటి రాజా ఉద్యోగోన్నతిపై డిప్యూటీ ఎంపీడీఓ (సచివాలయాల పర్యవేక్షణ) బాధ్యతలు చేపట్టారు. వీరికి ఈవో ఎంపిఎస్.లవరాజు, పంచాయతీ కార్యదర్శులు పూలమాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

ర్యాలీ చేస్తున్న కృష్ణంపాలెం నిర్వాసితులు

నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని నిరసన

ప్రజాశక్తి-రాంబిల్లి : రాంబిల్లి మండలం, కృష్ణంపాలెం గ్రామంలో ఎస్ఇజెడ్ భూ నిర్వాసితులకు, ముఠా, కళాసీ వంటి పనులు కల్పించి ఆదుకోవాలని కోరుతూ బుధవారం గ్రామంలో నిరసన తెలిపారు. అనంతరం రాంబిల్లి మండలం తహసీల్దార్‌కు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్‌కు, రాంబిల్లి సిఐకి వినతిపత్రం అందజేశారు. తమ భూముల్లో నిర్మాణం అవుతున్న యాక్షన్ టెస్కా కంపెనీలో కూలి పనులు చేసుకొని జీవించేవాళ్లమని, కంపెనీ యాజమాన్యం ఉన్నఫలంగా తమ పనులు నిలుపుదల చేయడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ భూములు తీసుకున్నప్పుడు మంచి ఉపాధి లభిస్తుందని, మంచి ఇల్లు నిర్మించి ఇస్తామని, మంచి ప్యాకేజీ అందిస్తామని నమ్మించి, నేడు తమను నట్టేట ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని, ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించాలని, ప్యాకేజీలు అందరికీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల నాయకులు జి.దేవుడు నాయుడు, చందక రామకృష్ణ, రెడ్డి శంకర్రావు, రెడ్డి శివప్రసాద్, రాజాన హరినాథ్, రాజాన అనిల్ కుమార్, ధర్మిరెడ్డి రమణ, కసిరెడ్డి రాజేష్, రాజాన రాజు, పాల్గొన్నారు.

బ్రాండిక్స్‌కు లీడర్ షిప్ అవార్డు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : బ్రాండిక్స్ కంపెనీకి ఫిక్కీ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ లీడర్ షిప్ అవార్డు లభించింది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ నిర్వహించిన స్వచ్ఛత ఇండస్ట్రియల్ పార్క్ అవార్డ్స్ 2025లో భాగంగా అవార్డు క్యాటగిరి టు జూరీ అవార్డ్స్‌లో సస్టైనబుల్ డెవలప్మెంట్ లీడర్షిప్ అవార్డుకు ఎంపికైంది. పరిశ్రమలో వ్యర్థ నిర్వహణ పర్యావరణ స్థిరత్వం, మౌలిక వసతులు, అర్హత ప్రమాణాలు వంటి నాలుగు విభాగాలపై జరిగిన మూల్యాంకణంలో స్థిరమైన అభివృద్ధిలో దేశంలో ముందంజలో నిలిచిన పారిశ్రామిక పార్కుల్లో ఒకటిగా బ్రాండిక్స్ గుర్తింపు పొందింది. ఈ అవార్డును బ్రాండ్స్ తరపున కుషాల్ మోతియాని స్వీకరించారు.

అవార్డు అందుకుంటున్న కుషాల్ మోతియాని

భూ వివాదంతో ఉద్రిక్త పరిస్థితి

- భారీగా పోలీసుల మోహరింపు
- ఇరు గ్రూపులపై బైండోవర్

నచ్చజెప్పుతున్న ఎస్ఐ సత్యనారాయణ

ప్రజాశక్తి-దేవరాపల్లి : దేవరాపల్లి రెవెన్యూ పరిధిలో ఒక భూ సమస్య వల్ల బుధవారం ఇరు గ్రూపుల మధ్య వివాదం నెలకొని, అది కాస్త ఉద్రిక్తతకు దారి తీసింది. ఒకరితో ఒకరు తలపడేందుకు ఎవరికి వారు తమ అనుచరులతో సిద్ధమయ్యారు. ఏ క్షణంలో ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ అందరిలో నెలకొంది. విషయం తెలుసుకున్న ఎస్ఐ వి.సత్యనారాయణ వెంటనే స్పందించి వివాదాస్పద ప్రాంతానికి చేరుకున్నారు. అధిక సంఖ్యలో జనం ఉండటంతో పరిస్థితిని ఎస్పీ తుహిన్ సిన్హా దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎస్పీ జిల్లాలోని పోలీసు బలగాలను దేవరాపల్లి పంపించి మోహరించారు. పరిస్థితి చెయ్యి దాటి పోకుండా ఇరు వర్గాల వారితో ఎస్ఐ సత్యనారాయణ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పలుమార్లు చర్చించారు. ఇరు వర్గాల వారితో ఆయన జరిపిన చర్చలు ఫలించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

పరిస్థితిని సమీక్షించిన డీఎస్పీ

దేవరాపల్లిలో భూమికి సంబంధించి ఇరు వర్గాల మధ్య చిచ్చురేపిన ఘటనపై అనకాపల్లి డీఎస్పీ సమీక్షించారు. వివాదానికి కారణమైన స్థలాన్ని ఆమె బుధవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం దేవరాపల్లి పోలీసు స్టేషన్‌కు చేరుకొని ఇరు వర్గాల వారిని పిలిపించి మాట్లాడారు. తాము కొనుగోలు చేసిన భూమికి సంబంధించి న్యాయస్థానం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందంటూ తనకున్న ఆధారాలను కిలపర్తి భాస్కరరావు డీఎస్పీకి చూపించారు. తమ పూర్వీకుల నుంచి తమకు సంక్రమించిన భూమిని రెవెన్యూ రికార్డుల్లో తారుమారు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారంటూ వేచలపు అప్పలనాయుడు, జాగరపు రాజునాయుడు, జాగరపు వెంకటరావు డిఎస్పి దృష్టికి తీసుకొచ్చారు. భూమి కొనుగోలు చేసి, న్యాయస్థానం తీర్పు కలిగిన కిలపర్తి భాస్కరరావు తన భూమిని అభివృద్ధి చేసుకోడానికి ఎటువంటి ఆటంకం కలిగించ వద్దని ప్రత్యర్థి వర్గానికి చెప్పారు. తమకు అన్యాయం జరిగిందని భావిస్తున్న వారు న్యాయం కోసం కోర్టులో గాని, కలెక్టరు, ఆర్డీఓని ఆశ్రయించుకోవచ్చని డిఎస్పి సూచించారు. అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఇరు వర్గాలపై బైండోవరు కేసు నమోదు చేశామని, పోలీసు పికెట్ ఏర్పాటు చేశామని డిఎస్పి తెలిపారు.

పోలీసులకు ప్రత్యేక శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్, సిస్టమ్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా, ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని బుధవారం స్థానిక రోటరీ క్లబ్ నందు ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో రోజువారీగా సీసీటీఎన్ఎస్ అప్‌డేట్స్‌ను సమయానికి నమోదు చేయడం, పెండింగ్ లేకుండా డేటాను పూర్తిగా అప్‌లోడ్ చేయడం, రికార్డుల ఖచ్చితత్వాన్ని కాపాడడం వంటి అంశాలపై లోతైన శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసింగ్‌లో డిజిటలైజేషన్ చాలా కీలకమని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో పెండింగ్ లేకుండా అన్ని వివరాలను అప్డేట్ చేయాలని సూచించారు. శిక్షణ శిబిరంలో సీసీటీఎన్ఎస్ ఆపరేటర్లు, స్టేషన్ రైటర్లు, టెక్నికల్ సిబ్బంది, అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, డిసిఆర్‌బి సిఐ ఎస్.లక్ష్మీమూర్తి, ఎస్సైలు ప్రసాద్, సురేష్ బాబు, శిరీష పాల్గొన్నారు.

డిసిసిబిలో అవినీతిపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి -అనకాపల్లి : విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 2019 నుండి 2025 వరకు జరిగిన అవినీతి ఆరోపణలపై 51 ఎంక్వయిరీ వెయ్యాలని కూటమి ప్రభుత్వాన్ని అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం ఉపాధ్యక్షులు విల్లూరి పైడారావు డిమాండ్ చేశారు. డిసిసిబిలో అవినీతి ఆరోపణలపై గతంలో ఫిర్యాదు చేయగా డిప్యూటీ రిజిస్టర్ జి.గోవిందరావుని విచారణ అధికారిగా వేశారని, ఆయన 2018 వరకు జరిగిన అవినీతి ఆరోపణలపై 348 పేజీలు విచారణ నివేదిక సహకార సంఘాల రిజిస్ట్రారుకు సమర్పించడం జరిగిందని గుర్తు చేశారు. అయినా సదరు నివేదికపై ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని విల్లూరి పైడారావు ఆవేదన వ్యక్తం చేశారు. 2019 నుండి 2024 వరకు ఎంతో అవినీతి జరిగిందని, అయినా సీఈఓపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని పైడారావు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఈ అవినీతి ఆరోపణలపై విచారణ చేయాలని కోరారు.

అమర్‌నాథ్‌తో వైసిపి నాయకులు

అమర్‌నాథ్‌ను కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : వైసిపి గ్రామ కమిటీల అధ్యక్షులు, అనుబంధ విభాగల అధ్యక్షులు నూతనంగా ఎంపికైన నేపథ్యంలో మాజీ మంత్రి, పార్టీ చోడవరం సమన్వయకర్త గుడివాడ అమరనాధ్‌ను ఆయన నివాసంలో బుధవారం వైసిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. భారీ గజమాలతో అమర్‌నాథ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సుంకర గోవిందరావు, సుంకర శ్రీనివాసరావు, సుంకర సత్యారావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

7న సాంబశివరావు సంస్మరణ సభ

ప్రజాశక్తి-మునగపాక : స్థానిక నందీశ్వర కళా ప్రాంగణం వద్ద ఉపాధ్యాయులు, నాటక రంగ దర్శకులు కీర్తిశేషులు సాంబశివకరావు 10వ సంస్మరణ సభ ఈనెల 7వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆయన శిష్యులు, నందీశ్వర నాట్యమండలి సభ్యులు తెలియజేశారు. ఈ మేరకు కళా ప్రాంగణం వేదికపై పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఆ రోజు రాత్రి మిత్ర కళా నాట్య మండలి వారిచే 'సిరిగంధం' అనే సాంఘిక నాటిక ప్రదర్శింపబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్, జడ్పిటిసి స్వామి సత్యనారాయణ, ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, మల్ల సంజీవరావు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో 100 శాతం గెలుపే లక్ష్యం

ప్రజాశక్తి-కశింకోట : రానున్న స్థానిక ఎన్నకలలో 100శాతం గెలుపే లక్ష్యంగా టీడీపీ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర అర్బన్ ఇన్ఫర్మేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలోని అమీన్ సాహెబ్ పేట గ్రామంలో టీడీపీ శ్రేణులతో బుధవారం ఆయన మాటా-మంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆవుగడ్డ అప్పలనాయుడు, గొంతిన శ్రీనివాసరావు, నాయకులు ఉగ్గిన రామణమూర్తి, కాయలు మురళి, ఉల్లింగల రమేష్, నైనంశెట్టి రమణారావు, నిరంజన్ కుమార్ పాల్గొన్నారు.

రోడ్డు పక్కన కలప.. ప్రయాణానికి ఆటంకం

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం -వడ్డాది మెయిన్ రోడ్‌లో మారకమ్మ రేవు వద్ద ఉన్న సామిల్ వద్ద కటింగ్ కోసం తీసుకొచ్చిన కలప దుంగలను రోడ్డు పక్కన వేయడంతో వాహనదారుల ప్రయాణానికి ఆటంకంగా మారింది. అసలే గుంతలపడ్డ రోడ్డులో ప్రయాణం నరకయాతనంగా సాగుతున్న తరుణంలో సామిల్ యజమాని మిల్లులో ఉంచవలసిన కలపను రోడ్డు పక్కల వేయడంతో రాత్రి సమయంలో వచ్చే వాహనదారులు వాటిని ఢీ కొట్టిన సంఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. మిల్లుకు ఎక్కువ మొత్తంలో కలప తీసుకురావడంతో వాటిని నిల్వ చేసుకునేందుకు ఖాళీ స్థలం లేక రోడ్డు పక్కన వేస్తుండటంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. దానికి ముందుగా ఉన్న ఇటుకల బట్టీ నిర్వాహకులు రోడ్డు పక్కనే పెద్ద పెద్ద కొబ్బరి దుంగలు వేసి ఉంటున్నాయి. దీనిపై ఫారెస్ట్, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

గాంధీ గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం గాంధీ గ్రామం పంచాయతీలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం నిర్వహించారు. గంజాయి మాదకద్రవ్యాల వినియోగం సైబరు నేరాలు వంటివి కలిగించే నష్టాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని చోడవరం ఎస్ఐ కమల భార్గవ్ తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించే అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ అప్పలరాజు, కళాశాల అధ్యాపకులు డాక్టర్ లక్ష్మీ గంగమ్మ, డాక్టర్ సూర్యవతి, డాక్టర్ సంధ్యశ్రీ, డాక్టర్ పి.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతి విద్యార్థుల శ్రమదానం

ప్రజాశక్తి-అచ్యుతాపురం : పరిసరాల పరిశుభ్రతలో భాగంగా ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు బుధవారం అచ్చుతాపురం జంగులూరు గ్రామాలలో శ్రమదాన కార్యక్రమాన్ని చేశారు. ఈ సందర్భంగా గ్రామ పురవీధులలో పరిసరాలను పరిశుభ్రపరిచారు. చీపురు పట్టి రోడ్లు ఊడ్చారు. వ్యర్థ చెత్త పదార్థాలను సేకరించి దూరంగా తరలించారు.

జాతీయ రహదారి భద్రతపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి-అనకాపల్లి : జిల్లాలోని నేషనల్ హైవే భద్రతపై ఎస్పీ తుహిన్ సిన్హా బుధవారం ఎస్పీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. నేషనల్ హైవే అధికారులు, ఆర్ అండ్ బీ శాఖ, జీవీఎంసీ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని నేషనల్ హైవేకు సంబంధించిన 11 పోలీస్ స్టేషన్లకు రోడ్ సేఫ్టీ రైట్ గేర్ ఎక్విప్మెంట్ అందించే అంశంపై సమగ్ర చర్చ జరిగింది. ట్రాఫిక్ భద్రతా ప్రమాణాలను పెంపొందించేందుకు అవసరమైన క్రింది కీలక సామగ్రిని త్వరితగతిన అందించేందుకు అధికారులు అంగీకరించారు. బ్లింకర్లు, ఇల్యూమినేషన్ లైట్స్, సోలార్ క్యాట్ఐస్, స్పీడ్ లిమిట్ సైన్ బోర్డులు, ఏఎన్‌పిఆర్ కెమెరాలు, సిగ్నల్ లైట్లు, లారీబేస్ సామాగ్రి అందిస్తామన్నారు. జిల్లాలో నేషనల్ హైవేలు అత్యంత రద్దీగా ఉండే మార్గాలు. ప్రమాదాలు తగ్గించేందుకు ఆధునిక భద్రతా పరికరాలు, కచ్చితమైన ట్రాఫిక్ మానిటరింగ్ వ్యవస్థ తప్పనిసరి అని, ఇవి అందుబాటులోకి రాగానే పోలీస్ స్టేషన్లు మరింత సమర్థవంతంగా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టగలవని పేర్కొన్నారు. సమావేశంలో నేషనల్ హైవే విశాఖపట్నం, రాజమ2ండ్రి, ఆర్ అండ్ బి, జీవీఎంసీ చెందిన అధికారులు రిచర్డ్, ప్రమోద్ కుమార్, లక్ష్మణరావు, సత్తిరాజు, విజయేంద్ర, గోపాలకృష్ణ, ఇన్స్పెక్టర్లు వెంకటనారాయణ, రమేష్, ఎస్సై విక్టోరియా రాణి పాల్గొన్నారు.

మూడో రోజుకు నిరవధిక నిరాహార దీక్ష

ఒకరికి ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి తరలింపు

ర్యాలీలో పాల్గొన రమాకుమారి, ధర్మశ్రీ

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలి పట్టణంలోని పెద్దపల్లి గ్రామంలో చెరువు భూమిని నిషేధిత జాబితాలో చేర్చి ఆక్రమణదారుల చెర నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ మంత్రిపాలెం, గొల్లలపాలెం గ్రామానికి చెందిన యువకులు తహశీల్దారు కార్యాలయం వద్ద చేస్తున్న నిరవధిక నిరాహార దీక్ష బుధవారం మూడో రోజూ కొనసాగింది. ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో గ్రామపెద్దలు, మహిళలు, యువకులు తరలివచ్చి దీక్షలకు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్టేషన్ రోడ్ నుంచి కూరగాయల మార్కెట్ వరకు నిరసన ర్యాలీ చేసి, మానవహారం చేపట్టారు. వైసిపి యలమంచిలి నియోజకవర్గం సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, మాజీ ఎంపీపీ బోదెపు గోవిందరావు దీక్షా శిబిరానికి వచ్చి మద్దతు తెలిపారు. ఈ సమస్యను కలెక్టర్, ఆర్డీఓ దృష్టికి తీసుకెళ్తామని ధర్మశ్రీ హామీ ఇచ్చారు.

సాయంత్రం దీక్ష చేస్తున్న వారిలో బొద్దపు శివ ఆరోగ్యం క్షీణించడం వల్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి, గ్రామ పెద్దలు బొద్దపు ఎర్రయ్య దొర, దాసరి కుమార్, వూటకూటి రమేష్ సలహా మేరకు అంబులెన్స్‌లో చికిత్సకు శివ అంగీకరించడంతో, చికిత్స అందించారు. మిగిలిన ఇద్దరు పడాల నాగేష్, బొద్దపు రాజ దీక్షను కొనసాగించారు.

స్వమిత్వ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జిల్లాలో స్వమిత్వ సర్వే పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండలాల వారీగా జరుగుతున్న స్వమిత్వ సర్వే కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రౌండ్ ట్రూతింగ్, వెక్టరైజేషన్ పనుల పురోగతిని పరిశీలిస్తూ, ఇంకా పెండింగ్‌లో ఉన్న అంశాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలన్నారు.

అనంతరం జిల్లా నీటి యాజమాన్య సంస్థపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో అమలవుతున్న ఎన్ఆర్ఈజిఎస్ పనులు పురోగతిపై ఆశాఖ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మ్యాజిక్ డ్రెయిన్లు, సోక్‌పిట్లు, కంపోస్ట్ పిట్లు, కాటిల్ షెడ్లు వంటి పనులను వారంలో పూర్తి చెయ్యాలని, లేబర్ బడ్జెట్‌ను ఈ డిసెంబర్ నెల చివరినాటికీ 90శాతం సాధించాలని, అలాగే డిసెంబర్ 13 నాటికి 8,000 కుటుంబాలకు 100 రోజులు పనిని కల్పించాలని అధికారులకు ఆదేశించారు. అలాగే 331 ఫార్మ్‌పాండ్స్‌ను రెండు వారాల్లో త్వరితగతిన పనులు పూర్తి చెయ్యాలని, గృహనిర్మాణంకు సంబంధించిన 90 పనిదినాలు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిందిగా ఆదేశించారు. వేతనదారులు అందరికీ ఈ-కెవైసి ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారి, జిల్లా సర్వే మరియు భూ రికార్డు ఏడి, ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు సెటిల్మెంట్, వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా 22 మండలాల సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే గేట్ సమస్యపై వినతి

ప్రజాశక్తి-యలమంచిలి టౌన్ : యలమంచిలిలోని శాసనసభ్యులు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం జనవాణి కార్యక్రమం జరిగింది. ఇందులో కోటారు శ్రీనివాసరావు మాస్టర్ రైల్వే స్టేషన్ దగ్గర రైల్వే గేట్ వలన జనం చాలా ఇబ్బంది పడుతున్నారని, ఒకసారి గేట్ వేస్తే దాదాపు అరగంట అగాల్సిన పరిస్థితి ఉందని విన్నవించారు. దీనిపై విజయ్ కుమార్ స్పందిస్తూ, తక్షణమే విజయవాడ రైల్వే డివిజనల్ చీఫ్ ఇంజనీర్ చరవాణిలో సంప్రదించి సమస్యను వివరించారు. వీలైనంత తొందరలోనే అండర్ పాస్ పనులు ప్రారంభిస్తామని తెలిపారని చెప్పారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

జనసేన ఆఫీసులో జనవాణి

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక రింగ్ రోడ్డు జనసేన పార్టీ కార్యాలయంలో జనవాణి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అనకాపల్లి నియోజకవర్గ ప్రజల నుండి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలను స్వీకరించారు. సమస్యలను శ్రద్ధగా విని, సానుకూలంగా స్పందించి అతి త్వరలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా సన్నిబాబు

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని అమృతపురం గ్రామానికి చెందిన గండి సన్నిబాబు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఎపిసీసీ కార్యదర్శి సుశాంత్ మిశ్రా నియామక పత్రం తనకు పంపినట్లు సన్నిబాబు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఎమ్‌హెచ్ స్కూల్ 1969, 70, 71 సంవత్సరాల పదవ తరగతి బాచ్‌ల పూర్వ విద్యార్థి సంఘం 36వ వార్షికోత్సవం, సమ్మేళనం బుధవారం ఘనంగా జరిగింది. న్యూ కాలనీ పాలూరి రోటరీ కల్యాణమండపంలో నిర్వహించిన సభకు సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ ఇమ్మిడిశెట్టి చక్రపాణి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాలు సి.వి రాజేశ్వరరావు, వంకాయల శంకరరావు, బచ్చు సూర్యనారాయణ, దుప్పాడ పార్వతీశం, పల్లపోతుల వెంకటరావు పాల్గొన్నారు.

స్వర్ణోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జీవీఎంసీ ఉన్నత పాఠశాల (మున్సిపల్ పెద్ద హైస్కూల్)లో 1975 పదో తరగతి చదివిన విద్యార్థులు 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా స్థానిక రోటరీ మినీ కళ్యాణ మండపంలో బుధవారం వేడుకలు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ గోల్డెన్ జూబ్లీ లైఫ్ అచీవ్మెంట్ సెలబ్రేషన్స్ డిసెంబర్ 6, 7 తేదీల్లో పెద్ద హైస్కూల్, రోటరీ కళ్యాణమండపం వేదికలుగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. సమావేశంలో ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, కార్యదర్శి మల్ల లోకేశ్వరరావు, రాపేటి నారాయణరావు, కార్యవర్గ సభ్యులు ఆడారి నారాయణమూర్తి, పాల్గొన్నారు.

ఘనంగా నాగరాజు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబీసీ ఛైర్మన్ సొంటి నాగరాజు జన్మదిన వేడుకలను బుధవారం అనకాపల్లి బవులువాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ ఓబీసీ విభాగం ఘనంగా నిర్వహించింది. జిల్లా ఓబీసీ ఛైర్మన్ బొంతు రమణ, బోయిన భానుమూర్తి యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ ఛైర్మన్ బొంతు రమణ కేక్ కోసి పలువురు పార్టీ నాయకులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో బుద్ధ మహేష్, కాళ్ళ సత్యనారాయణ, ఆదిమూర్తి, సేనాపతి ఈశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు భరత్ పరామర్శ

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలం అల్లిఖానుడిపాలెం గ్రామం సిరిగిశెట్టి రమణ, అనకాపల్లి జీవీఎంసీ 80వ వార్డు నాయకులు పీలా సాయిరాం, రాజుపాలెం నగిరెడ్డి రాంబాబు ఇటీవల మరణించిన నేపథ్యంలో వారి కుటుంబాలను వైసిపి అనకాపల్లి నియోజకవర్గం సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి మలసాల కుమార్ రాజా బుధశారం పరామర్శించారు. రమణ పెద్ద కర్మకు హాజరై ఆయన కుటుంబాన్ని ఓదార్చారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పెద్దిశెట్టి గోవింద్, 80వార్డు ఇంచార్జ్ కేయం నాయుడు, బాధపు హరి, సిద్దార్ధ, జ్ఞానదీప్, సకలా సంతోష్, పెంటకోట శ్రీను, పాల్గొన్నారు.

డైట్‌లో సిఎస్‌ఇ డిపార్టుమెంట్ డే

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్ఇ డిపార్ట్మెంట్ డే రెండో రోజు ఘనంగా జరిగింది. గౌరవ అతిథిగా ప్రొడక్ట్ ఓనర్, డెలివరీ మేనేజర్ పియర్సన్ కొట్నాల రత్నాకర్ హాజరై విద్యార్థులకు ప్రేరణ నింపే విధంగా మార్గదర్శక సూచనలు చేశారు. విభాగాధిపతి కె. సుజాత ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ, విద్యార్థి కోఆర్డినేటర్లు అద్భుతంగా ప్రణాళికాబద్ధంగా ఈవెంట్ల నిర్వహించారు. ప్రతి పోటీలో విన్నర్స్, రన్నర్స్‌కు ప్రమాణపత్రాలు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పోటీల్లో విజేతలను సత్కరించారు. కార్యక్రమంలో ఛైర్మన్ దాడి రత్నాకర్, ప్రిన్సిపల్ ఆర్. వైకుంటరావు పాల్గొన్నారు.

గౌరీ పిఎసిఎస్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక శ్రీగౌరీ పిఎసిఎస్ పాలకవర్గం ప్రమాణా స్వీకార మహోత్సవం పెంటకోట కన్వెన్షన్ సెంటర్లో బుధవారం అట్టహాసంగా జరిగింది. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా వివి రమణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీయుఎఫ్ఐడిసి ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, బీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మల్ల సురేంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, కూటమి నాయకులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, గొంతిన శ్రీనివాసరావు, కర్రి సత్యనారాయణ పాల్గొన్నారు.

రేషన్ బియ్యంతో పట్టుబడిన జనసేన నేత

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం మండలం వెంకన్నపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ అధ్యక్షుడు స్థానిక రైస్ మిల్లుకు సివిల్ సప్లై రేషన్ బియ్యం ఆటోలో తరలిస్తుండగా వెంకన్నపాలెం సెంటర్లో కొంతమంది యువకులు ఆటోను నిలుపుదల చేసి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రోత్సాహం

-అంతర్జాతీయ వికలాంగ దినోత్సవ కార్యక్రమాల్లో వక్తలు
-పలుచోట్ల ఆటల పోటీలు, సాంస్కృతిక సంబరాలు

పద్మనాభంలో చేపడుతున్న ర్యాలీ

గొలుగొండలో బహుమతులు ఇస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విభిన్న ప్రతిభావంతులకు ఇక నుంచి ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తామని, ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు విధిగా అందేలా చర్యలు తీసుకుంటామని విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. విభిన్న ప్రతిభావంతుల పనితీరు ప్రశంసనీయమని కొనియాడారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ ఆధ్వర్యంలో విఎంఆర్‌డిఎ చిల్డ్రన్స్ ఎరీనాలో బుధవారం అంతర్జాతీయ వికలాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇటీవల అంతర్జాతీయ అంధుల క్రికెట్ టోర్నీలో కీలకంగా వ్యవహరించి విజయం సాధించిపెట్టిన పాంగి కరుణ కుమారి ఆటతీరును మెచ్చుకున్నారు. అంగవైకల్యం కలిగిన వారు కుంగిపోకుండా ప్రతి ఒక్కరూ ఒక కరుణ కుమారిలా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఆర్.సన్యాసినాయుడు, విభిన్న ప్రతిభావంతుల శాఖ ఎడి కె.కవిత, యుసిడి పీడీ సత్యవేణి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి కె.రామారావు, సిపిఒ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. యుసిడిలోని రెండు ప్రత్యేక బృందాలకు రూ.13 లక్షల విలువగల చెక్కును కలెక్టర్ అందించారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన 521 మందికి ప్రశంసా పత్రాలు ఇచ్చారు.

పద్మనాభం : మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో మండల భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు చిన్నారులకు ఆటలు, పాటలు,నృత్యం, చిత్రకళ వంటి పోటీలు నిర్వహించారు. ఎంఇఒ -2బాబూలాల్ మాట్లాడుతూ, భవితా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను వివరించి, సద్వినియోగం చేసుకోవాలన్నారు రెడ్డిపల్లి స్కూల్ చైర్మన్ ఎంఎస్ఎస్ఎన్ మూర్తి, భవితా కేంద్ర రిసోర్స్ పర్సన్ ఎం.శ్రీనివాసరావు, స్పెషల్ టీచర్ ఆర్‌హైమా రెడ్డిపల్లి ఉపాధ్యాయులు రెడ్డిపల్లి రవిశంకర్ సురేష్ పాల్గొన్నారు

భీమునిపట్నం : మూడోవార్డులోనిభవిత కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. ఎంఇఒలు ఎం శివ రాణి, ఎ జయప్రద, మాజీ కౌన్సిలర్ గంటా నూకరాజు పాల్గొని సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు ఎడ్యుకేటర్ రామ స్వామి, హెచ్ఎం వెంకట రమణ, ఐఇఆర్‌పిలు కెజియా కుమారి, పార్వతి పాల్గొన్నారు

ములగాడ : మల్కాపురం ప్రకాష్‌నగర్ విఘ్నేశ్వర వెంకట సాయి దివ్యంగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.గణబాబు వికలాంగులకు వీల్‌చైర్లు, అంధులకు స్టిక్స్, ఉచిత పాస్‌లు అందజేఏశారు.వికలాంగుల సంఘ అధ్యక్షులు ఎస్. శ్రీనివాసరావు, కార్యదర్శి కుమార్, సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ క్యాస్లిన్, ఎన్ఎస్ఎస్, జిల్లా నోడల్ అధికారి ఇపిఎస్. భాగ్యలక్ష్మి, బిజెపి వార్డు అధ్యక్షులు పంచదార్ల అప్పలరాజు, మజ్జి సోమేష్, రాము పాల్గొన్నారు.

చోడవరం : మండలంలోని భవిత కేంద్రంలో ఏపీ సమగ్ర శిక్ష, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో వికలాగుల దినోత్సవం నిర్వహించారు. విశాఖ పట్నంకి చెందిన స్ఫూర్తి నిరాధార బాలబాలికల ఆశ్రమం వ్యవస్థాపకులు ఉప్పలపాటి రాజేష్ దుప్పట్లు, పుస్తకాలు, స్టేషనరీ విరాళంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు ఎం.పాండురంగారావు, సింహాచలం, హెచ్ఎంలు రామయ్య రెడ్డి, కేవీఎం నాయుడు పాల్గొన్నారు.

కశింకోట : వికలాంగులను అందరూ ఆదరించాలని వైస్ ఎంపిపి పెంటకోట జ్యోతి శ్రీను అన్నారు. స్థానిక భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవం జరిగింది. డిపిఎన్ హైస్కూల్ హెచ్ఎం ప్రసాదరావు, బాలికల హైస్కూల్ హెచ్ఎం స్వర్ణ కుమారి పాల్గొన్నారు.

దేవరాపల్లి : దేవరాపల్లి మెయిన్ స్కూల్ ఆవరణలో ఉన్న భవిత కేంద్రంలో వికలాంగు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఇఒలు సిహెచ్.ఉమ, వి.ఉషారాణి, హెచ్ఎంలు ఆవుగడ్డ కృష్ణస్వామి నాయుడు, ఎల్. సత్యనారాయణ, భవిత కేంద్రం సిబ్బంది శ్రీదేవి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : స్థానిక భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఎంఇఒలు గీత, కాశీ, స్థానిక సర్పంచి సుంకర లక్ష్మి, దిబ్బిడి హైస్కూల్ హెచ్ఎం కె.సత్యారావు భవిత కేంద్రం సిబ్బంది దేవుడు బాబు, పూలరాజు పాల్గొన్నారు.

యలమంచిలి : రైల్వే స్టేషన్‌రోడ్డులోని హైస్కూల్ భవిత కేంద్రంలో జరిగిన వికలాంగుల దినోత్సవంలో స్థానిక ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జి.స్పందన పాల్గొని మాట్లాడారు. ఎంఇఓలు సుసర్ల సూర్యప్రకాశ్, అరుణ్‌కుమార్, హైస్కూలు హెచ్ఎం ఎస్ఎన్ఎల్‌డి భవాని, బార్ అసోసియేషన్ అధ్యక్షులు టి.సత్యనారాయణ, భవిత కేంద్రం నిర్వహకులు అనూరాధ, పిసిహెచ్‌విఎన్ మూర్తి పాల్గొన్నారు.

మునగపాక : స్థానిక భవిత కేంద్రంలో వికలాంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఎంఇఒలు వేణుగోపాలరావు, శివ నాయుడు, హెచ్ఎంలు మట్ట శ్రీనివాస్‌రావు, రవికుమార్, ఉపాధ్యాయులు సుమతి తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి : వికలాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో వికలాంగులకు ఎన్టీఆర్ స్టేడియంలో షార్ట్ పుట్, ట్రై సైకిల్ రన్, పేరెంట్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పట్టణంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పూజారి శైలజ, అసోసియేషన్ కార్యదర్శి శశి, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు

గొలుగొండ:గొలుగొండ మోడల్ ప్రైమరీ పాఠశాల వద్ద ఉన్న భవిత కేంద్రం (ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రం వద్ద ఐఈఆర్టీ సిబ్బంది, మోడల్ ప్రైమరీ పాఠశాల సిబ్బంది ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంపిపి గజ్జలపు మణికుమారి, జడ్పిటిసి సుర్ల గిరిబాబు, మండల విద్యాశాఖ అధికారులు ఓ.సత్యనారాయణ, కే.కృష్ణప్రసాద్, గొలుగొండ ఎస్సై రామారావు హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జోగంపేట హెచ్ఎం నాగభూషణం, కొత్త మల్లంపేట హెచ్ఎం కుమారి, ప్రైమరీ పాఠశాల హెచ్ఎం దాసు, బానోజీరావు, బాలకృష్ణ, ఉమా పాల్గొన్నారు..

రోలుగుంట:ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా భవిత స్కూల్లో దివ్యాంగుల పిల్లలకి రన్నింగ్, మ్యూజికల్ చైర్ ఆటలు పోటీలు నిర్వహించారు. గెలిచిన పిల్లలందరికీ బహుమతులు అందజేశారు.భవిత స్కూల్లో మండల విద్యాశాఖ అధికారి జగ్గారావు, జాన్ ప్రసాద్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ రాజా, భవిత స్కూల్ ఉపాధ్యాయునిలు శ్రావణి, నిహారిక పాల్గొన్నారు.

ఓదారుస్తున్న హోం మంత్రి అనిత

కొండబాబు కుటుంబానికి అనిత పరామర్శ

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలోని ఉపమాక గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ కోఆప్షన్ మాజీ సభ్యులు, టిడిపి నేత కొప్పిశెట్టి కొండబాబు కుమార్తె కొంకిపూడి సత్య (36) అనారోగ్యంతో విశాఖలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ నేపథ్యంలో బుధవారం హెూంమంత్రి వంగలపూడి అనిత ఉపమాకలో కొండబాబు కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలు భర్త కొంకిపూడి జోగేశ్వరరావు, పిల్లలను, మృతురాలు సోదరుడు నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి లను పరామర్శించి, ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ మండల శాఖ అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి జగదీశ్వరరావు (శ్రీను), టిడిపి నాయకులు కొంకిపూడి దొరబాబు, కోరుకొండ వరహాలరావు తోలేటి శ్రీనివాస్, నాగు, తోట అప్పారావు, బద్ధి చక్రయ్య, గొల్లపల్లి కనక తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐకి పుష్పగుచ్ఛాన్ని ఇస్తున్న నాయకులు

ఎస్ఐని కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కృష్ణదేవిపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రిషికేశ్వరరావును బుధవారం లింగంపేట టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షించేం దుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు మరిసా వెంకటరమణ, మాజీ సర్పంచులు పరవాడ అప్పలనాయుడు, గెడ్డం సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు గోలకొండ శ్రీకాంత్, గ్రామ కమిటీ సెక్రటరీ మిడతాన సూరిబాబు, ఉపాధ్యక్షులు పోలుపర్తి చినబాబు, బూత్ కన్వీనర్ కొరుప్రోలు దొరబాబు, మాజీ చైర్మన్ నెల్లూరి అప్పారావు(బాబ్జి), సీనియర్ నాయకులు మరిసా దేముడు, అగ్రహారపు రత్నం తదితరులు పాల్గొన్నారు.

విఆర్‌ఒల నూతన కమిటీల ఎన్నిక

ప్రజాశక్తి- పాయకరావుపేట: తహసీల్దార్ కార్యాలయం వద్ద మండల వీఆర్వో సంఘం నూతన కమిటీ సభ్యులను ఎన్నికలు నిర్వహించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా పివి. రాజేష్, అధ్యక్షులుగా వాతాడ నూకరాజు, కార్యదర్శిగా తొమండ్రి అప్పారావు, ఉపాధ్యక్షులుగా ఆచంట సన్యాసిరావు, జాయింట్ సెక్రటరీగా వలం శెట్టి, కోసాధికారిగా పల్లి నాగేశ్వరావు, కమిటీ సభ్యులుగా వి.ముత్యాలు, ఎల్.కోటేశ్వరావు, ఎల్.కొండ, ఎం.సాయికిషోర్, శ్రీనివాసరావు, రవిరాజు కుమార్, వరహాలు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులను తహసీల్దార్ మహేశ్వరావు అభినం దించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు పీవీ రాజేష్, అధ్యక్షులు వాతాడ నూకరాజు మాట్లాడుతూ, సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. త్రినాథరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు అందించారు.

పాయకరావుపేటలో ఎన్నికైన విఆర్‌ఒల నూతన కమిటీ

రావికమతంలో ఎన్నికైన విఆర్‌ఒల నూతన కమిటీ

రావికమతం:

రావికమతం మండల వీఆర్వోల సంఘం అధ్యక్షునిగా ఆసరి శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద బుధవారం విఆర్వోల సమావేశం అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఆసరి శ్రీను, ఉపాధ్యక్షులుగా ఎల్.సాంబమూర్తి, కార్యదర్శిగా బి.నాగరాజు, సహాయ కార్యదర్శిగా టీ. కమలమ్మ, కోశాధికారిగా జి. గణేషులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆసరి శ్రీను మాట్లాడుతూ, వీఆర్వోల సమస్యల పట్ల అంకిత భావంతో పని చేయడం జరుగుతుందని తెలిపారు. వీఆర్వోలు నిబద్ధత, నిజాయితీతో పని చేస్తూ అన్ని గ్రామాలలోనూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఏ. దుర్గా శంకర్, కే.మూర్తి, శ్రీనివాసరావు, అప్పారావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని ఏటిగైరంపేట గ్రామంలో విద్యుత్ ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. విజిలెన్స్, ఏపిటిఎస్ ఎస్సై ఎస్.హేమావతి, రోలుగుంట సెఓన్ ఇన్‌చార్జ్ ఏఇ ఎస్.బంగారయ్యలు ప్రజలకు విద్యుత్ ప్రమాదాల సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

7న నవోదయ మోడల్ పరీక్ష

ప్రజాశక్తి-చింతపల్లి:స్థానిక ఎన్ఆర్ టెక్ హబ్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత నవోదయ మోడల్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, మన్యం కవి నూనె రమేష్ తెలిపారు. ఈ మోడల్ పరీక్షను ఈనెల 7న ఆదివారం ఉదయం 10 గంటలకు చింతపల్లి కేంద్రంలో నిర్వహించనున్నామన్నారు.ఈనెల 5 లోపు తప్పనిసరిగా ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

లేగదూడలతో రైతులు

ఆకట్టుకున్న లేగదూడల ప్రదర్శన

ప్రజాశక్తి-రోలుగుంట:జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సహకారంతో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రోలుగుంట మండలం జె.నాయుడుపాలెంలో బుధవారం లేగ దూడల ప్రదర్శన జరిగింది. కుసర్లపూడి ఇన్‌చార్జ్ పశువైద్యాధికారి నూకేశ్వరరావు పర్యవేక్షణలో స్థానిక గోపాలమిత్ర సన్యాసినాయుడు, సచివాలయం అసిస్టెంట్ జగదేశ్వరీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి(ఈఓ) డాక్టర్ సజ్జా శ్రీనివాసరావు, సహాయ సంచాలకులు పుష్ప, నోడల్ ఆఫీసర్ సౌజన్య, గ్రామ సర్పంచ్ రమణ ప్రారంభించారు. జెర్సీ, హెచ్ఎఫ్, ముర్ర, పుంగనూరు, ఒంగోలు, గిర్ వంటి వివిధ జాతులకు చెందిన 46 పెయ్యలను ప్రదర్శించారు. ఆడపెయ్యల పుట్టించే వీర్యనాళికలతో పుట్టిన రెండు పెయ్యలు, దేశవాళీ జాతి పుంగనూరు, గిర్ పెయ్యలు ఆకర్షించాయి. బుచ్చెంపేట, కొత్తకోట పశు వైద్యులు డాక్టర్ దమయంతి, డాక్టర్ బాలతేజ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి మూడు ఉత్తమ దూడలు ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. సంచార పశువైద్య సేవలు గురించి శ్రీదేవి, శివ వివరించారు. కొత్తకోట పశు వైద్యాధికారి బాల తేజ లేగదూడల పెంపకం, యాజమాన్యంపై అవగాహన కల్పించారు. నట్టల నివారణ మందు, మినరల్ మిక్సర్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వల్లిక, రాజు, శ్రీను, అశ్వినీ, కృష్ణ, సత్తిబాబు, హారిక, ప్రసాద్, రమణ పాల్గొన్నారు.

ఎన్నికైన విద్యా కమిటీ సభ్యులు

విద్యా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని సాలిక మల్లవరం పాఠశాలలో బుధవారం విద్యా కమిటీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో వైసీపీ ప్యానెల్ విజయం సాధించింది. మొత్తం 4 ఓట్లు గాను 3 ఓట్లు వైసీపీ మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. ఒక ఓటు టీడీపీ మద్దతుదారులు పొందారు. ఇందులో ఛైర్మన్‌గా కాపా బాలరాజు, వైస్ ఛైర్మన్‌గా పసుపులేటి భవానీలు ఎన్నికయ్యారు. హెచ్ఎం సునీల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు జొన్న లోవ, సర్పంచ్ పెదిరెడ్ల నూకరత్నం, సీనారి శ్రీను పాల్గొన్నారు.

జాతీయ రహదారుల పనులు వేగవంతం

ప్రజాశక్తి-పాడేరు : జిల్లాలో జాతీయ రహదారుల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ కోరారు. బుధవారం కలెక్టరేట్లో తన చాంబర్ నందు జిల్లా రెవెన్యూ అధికారులు, రోడ్లు భవనాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రోడ్ల నిర్మాణ పనులలో వచ్చే అవాంతరాలను అధిగమించాలన్నారు. అటవీశాఖ నుండి అనుమతులు త్వరగా లభించే విధముగా ఆ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం త్వరగా చెల్లించాలన్నారు. భూమి అవసరం ఉన్నచోట భూసేకరణ త్వరగా చేపట్టాలని మండల రెవెన్యూ అధికారులకు సూచించారు. కోర్టులో పెండింగ్ లో ఉన్నటువంటి భూ సంబంధిత తగాదాల కేసులు త్వరగా పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

మాట్లాడుతున్న సిఐటియు నేత జగ్గునాయుడు

ప్రజాశక్తి-గాజువాక : కేంద్రం ప్రభుత్వం నోటిఫై చేసిన నాలుగు లేబర్‌కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు నాయకులు ఎం.జగ్గునాయుడు డిమాండ్ చేశారు. బుధవారం సిఐటియు జాతీయ మహాసభల సందర్భంగా వడ్లపూడి రైల్వే వేగన్ వర్క్ షాప్ వద్ద వర్కర్స్‌తో బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా జగ్గునాయుడు మాట్లాడుతూ విశాఖలో ఈనెల 31 నుంచి వచ్చేనెల 4 వరకు జరిగే అఖిలభారత సిఐటియు మహాసభకు దేశవ్యాప్తంగా 1500 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి తరహాలోనే రాష్ట్రంలోనూ కార్మిక హక్కులను కూటమి ప్రభుత్వం హరిస్తోందని మండిపడ్డారు. 8గంటల పనిదినాన్ని 12 గంటలకు పెంచుతూ చంద్రబాబు ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు. రైల్వే వేగన్ వర్క్‌షాప్ వర్కర్స్ స్కిల్ ఆధారంగా వేతనాలు, బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం రాంబాబు మాట్లాడుతూ రైల్వేవేగన్ వర్క్ షాప్‌లో స్థానికులకు 75శాతం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గంగవరం పోర్టు కాలుష్యం, స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ, అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. నిర్వాసితులకు ఉద్యోగాలు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత తదితర కార్మిక సమస్యలపై మహాసభలో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. సిఐటియు మహాసభ సందర్భంగా వచ్చేనెల 4న భారీ ర్యాలీ, బహిరంగ సభలో పెద్దఎత్తున కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కె.అవతారం, కార్యదర్శి యువి రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

మహాసభ ప్రచార జాతా ప్రారంభం

అనకాపల్లి : విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి నిర్వహించే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం అనకాపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాతాను సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు గాంధీ కాయగూరల మార్కెట్లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో జరుగుతున్న మొట్టమొదటి చారిత్రాత్మక అఖిలభారత మహాసభలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక వాడల్లో కార్మిక హక్కులకై, ఉద్యోగ భద్రతకై సిఐటియు పోరాడుతుందన్నారు. 2026 జనవరి 4న విశాఖపట్నంలో లక్షలాది మందితో జరుగు కార్మిక ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గంటా శ్రీరామ్, మండల కన్వీనర్ కాళ్ల తేలయ్య బాబు, ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు భీశెట్టి అప్పారావు, పి సురేష్, పప్పుశెట్టి అప్పారావు, వెంకటలక్ష్మి , నాయుడమ్మ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో జాతాను ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

రైతులకు అండగా ఉంటాం

-హోం మంత్రి అనిత
-ప్రజా దర్బార్‌లో
వినతుల స్వీకరణ

ప్రజాశక్తి -యస్.రాయవరం: రైతులకు అండగా ప్రభుత్వం ఉంటుందని రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత తెలిపారు. బుధవారం ఉదయం మండలంలో గుడివాడ గ్రామంలో జరిగిన రైతన్నా మీ కోసం ముగింపు కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు రైతులకు అండగా ఉండేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ. 20000లు రైతుల అకౌంట్లోకి వేసిన ఘనత కూటమి ప్రభుత్వందే అన్నారు. రాష్ట్రంలో విపత్తులదె కలిగిన నష్టాన్ని కేంద్ర వ్యవసాయ మంత్రికి పంపించామన్నారు. నియోజకవర్గంలో 20వేల ఎకరాలు ఉంటే అందులో 3వేల ఎకరాల్లో మాత్రమే సేంద్రియ పంటలను పండిస్తున్నారన్నారు. వచ్చే సంవత్సరానికి 50శాతం రైతులు సేంద్రియ పంట పండించాలని కోరారు. మన నియోజకవర్గంలోనే అత్యధికంగా తమలపాకు పంట పండిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు మేజర్ల వినోద్ రాజు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్ధం, మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు నల్లపురాజు వెంకటరాజు, పాయకరావుపేట వ్యవసాయ కమిటీ ఛైర్మన్ దేవర సత్యనారాయణ, పెట్టిగోడపల్లి సర్పంచ్ అల్లు నరసింహమూర్తి, గుడివాడ ఎంపిటిసి మామిడి కృష్ణ, పార్టీ నాయకులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

నక్కపల్లి:ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. నక్కపల్లిలో హోం మంత్రి క్యాంపు కార్యాలయం వద్ద బుధవారం పాయకరావుపేట, నక్కపల్లి, యస్ రాయవరం, కోటఉరట్ల మండలాలకు చెందిన అధికారులతో కలిసి హోం మంత్రి అనిత ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గం 4 మండలాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ప్రజలతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యం అని అన్నారు.

నక్కపల్లి ప్రజా దర్బార్‌లో సమస్యలు తెలుసుకుంటున్న హోం మంత్రి అనిత

పిహెచ్‌సిని తనిఖీ చేసిన అనిత

పాయకరావుపేట:పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హోం మంత్రి అనిత తనిఖీ చేశారు. డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్ అందుబాటులో లేకపోవడం, విధులకు హాజరైన నర్సు రిజిస్టర్‌లో సంతకం పెట్టకపోవడం, యూనిఫార్మ్‌లో లేకపోవడం వంటి అంశాలను మంత్రి ప్రశ్నించారు. హాస్పిటల్‌లోని ల్యాబ్, వార్డులు, మందులు స్వయంగా పరిశీలించారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో టెలిఫోన్‌లో మాట్లాడిన మంత్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, సిబ్బందికి తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని ఆదేశించారు. హాస్పిటల్ చుట్టుపక్కల ఉన్న ఆక్రమణలను పరిశీలించి, వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను హోం మంత్రి అనిత ఆదేశించారు.

ప్రజారోగ్యం పట్ల కూటమి నిర్లక్ష్యం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజారోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దొంగ దెబ్బ కొట్టే విధంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసేందుకు కుట్రలు పన్నుతోందని వైసిపి దక్షిణ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ విమర్శించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 31వ వార్డు సరస్వతి పార్కు వద్ద బుధవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆయన పాటు పార్టీ నాయకులు బొల్లవరపు జాన్ వెస్లీ, దొడ్డి రామానంద్, 37వ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకిరామ్ పాల్గొన్నారు.

సంతకాల సేకరణ జాబితా అందజేత

నక్కపల్లి: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయ్యాలనే నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నక్కపల్లి లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ జాబితాను బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయం వద్ద పాయకరావుపేట నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెలగా శ్రీనివాసరావు, వైసిపి నాయకులు తళ్ళ భార్గవ్, వీసం రాజు, ఎల్లేటి సత్యనారాయణ,గోవింద్, ఎం శ్రీను, అల్లాడ కొండ, గంగా నాగేశ్వరరావు, తాతీలు తదితరులు పాల్గొన్నారు.

జోగులుకు జాబితాను ఇస్తున్న నాయకులు